


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 136, పేజీలు - 08

సోమవారం, సెప్టెంబర్ 16, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## బీఆర్ఎస్ పదే పదే రేవంత్ ట్రాప్‌లో పడుతోందా.?

### - కేసీఆర్ పట్టించుకోకపోవడమే కారణమా.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రజా సమస్యల నంచి దృష్టి మళ్లించడానికే రేవంత్ రెడ్డి తరచూ ఓ అంశాన్ని హైలెట్ చేస్తున్నారని బీఆర్ఎస్ కీలక నేత హరీష్ రావు పదే పదే ఆరోపణలు చేస్తున్నారు. నిజంగా రేవంత్ రెడ్డి అలాంటి ప్లాన్లు చేస్తున్నట్లుగా బీఆర్ఎస్‌కు స్పష్టమైన అవగాహన ఉంటే ఏం చేయాలి.? ఆ ట్రాప్‌లో పడకుండా ప్రజా సమస్యలనే హైలెట్ చేయాలి. కానీ బీఆర్ఎస్ పార్టీ కంట్రోల్ చేసుకోలేకపోతోంది. ఆ ట్రాప్‌లో పడి వెళ్లిపోతోంది. మళ్లీ రేవంత్ రెడ్డి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. దానికి సాక్ష్యం కౌశిక్ రెడ్డి – అరికెపూడి గాంధీ వ్యవహారమే.

### పీఏసీ చైర్మన్ గా ఫిరాయింపు నేతకు ఇచ్చి రెచ్చగొట్టిన రేవంత్ రెడ్డి

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ గా విపక్ష నేతను నియమించడం సంప్రదాయం. ఆ ప్రకారం బీఆర్ఎస్ నుంచి హరీష్ రావు కు ఇవ్వాలని దరఖాస్తు వెళ్లింది. అయితే స్పీకర్ మాత్రం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి ఇచ్చారు. ఆయన పార్టీ మారిపోయారని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. మారలేదని ఆయన అంటున్నారు. నిజానికి సాంకేతికంగా ఆయన పార్టీ మారకపోయినా బీఆర్ఎస్‌కు దూరమయ్యారు. కాంగ్రెస్ కు దగ్గరయ్యారు. అనధికారికంగా అయినా తమ పార్టీకి అనుబంధం ఉన్న ఎమ్మెల్యేకే పీఏసీ చైర్మన్ పదవి ఇచ్చింది కాంగ్రెస్. అధికారికంగా మాత్రం ఆయన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే. అక్కడ నిబంధనల ఉల్లంఘన జరగలేదు. కానీ దీన్ని హ్యాండిల్ చేయడంలో బీఆర్ఎస్ చూపించిన దూకుడుతో రేవంత్ రాజకీయం చేశారు.

### కౌశిక్ రెడ్డి ఆవేశంతో దారి తప్పిన వ్యూహం

అరికెపూడి గాంధీ తాను బీఆర్ఎస్ లోనే ఉన్నానని చెప్పడంపై కౌశిక్ రెడ్డి ఆవేశంగా స్పందించారు. దూకుడైన వివాదాస్పద రాజకీయాలు చేస్తున్న కౌశిక్ రెడ్డి మాట కంటే ముందు ఇతర నేతల ఇళ్లపైకి వెళ్తానని బయలుదేరుతున్నారు. కౌశిక్ రెడ్డి దూకుడును కాంగ్రెస్ పక్కాగా ఉపయోగించుకుంది. ఆయనను మరితంగా రెచ్చగొట్టింది. ఇలాంటి సమయంలోనూ సంయమనం పాటించాల్సిన బీఆర్ఎస్ నేతలు మరింత దూకుడుగా వెళ్లి కాంగ్రెస్ పని సులభం చేశారు. ఈ పరిణామాలతో సెటిలర్లకు బీఆర్ఎస్ వ్యతిరేకం అయినట్లయింది. అలాగే శాంతిభద్రతల సమస్యను తీసుకు వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించడం ద్వారా రేవంత్ రెడ్డి మరో కోణాన్ని ప్రజల ముందు ఉంచారు. ఇవన్నీ ఆలోచిస్తే చాలా డ్యామేజ్ జరుగుతుదని తెలిసి బీఆర్ఎస్ పూర్తిగా సైలెంట్ అయిపోయింది. గాంధీ కన్నా రేవంత్ నే టార్గెట్ చేస్తూ తర్వాత విమర్శలు చేశారు. కానీ అప్పటికే జరాగల్సిన నష్టం జరిగిపోయిందన్న వాదన ఉంది.

### హైడ్రా నుంచి ప్రతి విషయంలోనూ రేవంత్ ప్లాన్ లో బీఆర్ఎస్ భాగం

రేవంత్ రెడ్డి పాలన చేపట్టిన మొదటి నుంచి బీఆర్ఎస్ పార్టీని ఫిక్స్ చేయడానికి ప్రయత్నిస్తూనే ఉన్నారు. పార్లమెంట్ ఎన్నికలు కావొచ్చు హైడ్రా విషయంలో కావొచ్చు రుణమాఫీ విషయంలో కావొచ్చు బీఆర్ఎస్ ఆవేశపడేలా చేసి తన రాజకీయం తాను చేస్తున్నారు. వీటన్నింటిపై బీఆర్ఎస్‌కు అవగాహన ఉంది. రేవంత్ అలా చేస్తున్నారని అంటున్నారు కానీ తమను తాము కంట్రోల్ చేసుకోలేక ట్రాప్ లో పడిపోతున్నారు. అందుకే బీఆర్ఎస్ కు ప్రతీ సారి ఎదురు దెబ్బలే తగులుతున్నాయి. గ్రేటర్ ఎన్నికలు మరో ఏడాదిలో జరగనున్నాయి. ఈ ఘటనలు ఖచ్చితంగా బీఆర్ఎస్ కు మైనస్ అయ్యే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. రేవంత్ కోరుకున్నది కూడా అదే. బీఆర్ఎస్ చేసింది కూడా అదే.

## రెండ్రోజుల్లో సీఎం పదవికి రాజీనామా చేస్తా

- ఢిల్లీ మద్యం పాలసీ కేసులో బెయిల్‌పై కేజ్రీవాల్ విడుదల
- సీఎంగా ఫైళ్లపై సంతకాలు పెట్టరాదని కోర్టు షరతులు
- రాజీనామా చేసి ఎన్నికలకు వెళ్లాలని ఆప్ అధినేత నిర్ణయం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంచలన ప్రకటన చేశారు. రెండు రోజుల్లోనే సీఎం పదవికి రాజీనామా చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్టైన ఆయన శుక్రవారం బెయిల్‌పై విడుదలైన విషయం తెలిసిందే. జైలు నుంచి వచ్చిన రెండు రోజుల్లోనే కేజ్రీవాల్ ఈ ప్రకటన చేయడం గమనార్హం. ఆదివారం ఆప్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రెండు రోజుల్లో సీఎం పదవికి రాజీనామా చేస్తానని, తన భవిష్యత్తును ప్రజలే నిర్ణయిస్తారని తెలిపారు. నేను నిజాయితీ ఉన్నానని భావిస్తే నాకు ఓటేసి మళ్లీ గెలిపించాలని కోరారు. మహారాష్ట్రతో పాటు ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు జరిపించాలని కేంద్రానికి సవాల్ విసిరారు. తాను అగ్ని పరీక్షను ఎదుర్కొడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన అన్నారు. 'రెండు రోజుల్లో ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తారు ఎన్నికల్లో ప్రజా తీర్పు వచ్చే వరకూ సీఎం పీఠంపై కూర్చోను ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు కొద్ది నెలల్లోనే జరగనున్నాయి న్యాయపోరాటం నాకు న్యాయం జరిగింది ప్రజాకోర్టులో న్యాయం కోసం

7లో..

## అందుబాటులోకి మరో ఆరు వందే భారత్ రైళ్లు

- వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ
- నేడు వందే మెట్రో ప్రారంభించనున్న మోదీ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశంలో కొత్తగా మరో ఆరు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు అందుబాటులోకి వచ్చాయి. ఇప్పటికే పలు మార్గాల్లో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు నడుస్తున్నాయి. అయితే రైలు ప్రయాణికుల నుంచి వీటికి లభిస్తున్న ఆదరణ, డిమాండ్ మేరకు భారతీయ రైల్వే కూడా వివిధ మార్గాల్లో ఈ వందే భారత్ రైళ్లు ఏర్పాటు చేస్తోంది. ఈ క్రమంలోనే ఆదివారం ఆరు వందే భారత్ రైళ్లను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. వాస్తవానికి ఝార?ండ్ వేదికగా వందే భారత్ రైళ్ల ప్రారంభోత్సవం కార్యక్రమం ముందుగా షెడ్యూల్ చేశారు. అయితే వాతావరణ పరిస్థితులు

7లో..

## చంద్రబాబు పై పెరుగుతున్న ఒత్తిడి

- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ బిగ్ టాస్క్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ పై వ్యతిరేకత పెరుగుతోంది. కార్మికులు ఆందోళన తీవ్రతరం చేస్తున్నారు. తాజాగా ప్లాంట్ లో తీసుకుంటున్న నిర్ణయాలు తగ్గుతున్న ఉత్పత్తితో ఆందోళన పెరుగుతోంది. ఎన్డీఏ పార్టీలను రాజకీయంగా టార్గెట్ చేస్తున్నారు. టీడీపీ నేతలు సైతం ప్రయివేటీకరణ చేస్తే రాజీనామా చేస్తామని హామీ చేస్తామని చెబుతున్నారు. ఇదే సమయంలో వామపక్షాలు చంద్రబాబు పైనే భారం వేస్తూ ఒత్తిడి చేస్తున్నారు.

### - ప్రయివేటీకరణ - ఆందోళన

వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం మరోసారి తెర మీదకు వచ్చింది.

7లో..

## పార్టీని మరింత బలోపేతం చేస్తా

- టీపీసీసీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ గాంధీ భవన్లో బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇతర మంత్రులు హాజరయ్యారు. గాంధీ భవన్‌లోని ఆయన ఛాంబర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించి బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతల స్వీకరణకు ముందు గన్‌పార్క్‌లోని

7లో..



## కాదంబరి జత్వానీ కేసులో ముగ్గురు ఐపీఎస్ అధికారులపై వేటు

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులపై ఏపీ ప్రభుత్వం వేటు వేసింది. ముంబై నటి జెత్వానీ కేసులో ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పిఎస్ఆర్ ఆంజనేయులు, విజయవాడ మాజీ సీపీ కాంతి రాణా టాటా, ఐపీఎస్ అధికారి విశాల్ గున్నీపై సస్పెన్షన్ వేటు వేసింది. ఈ ఫైల్‌పై సీఎం చంద్రబాబు తాజాగా సంతకం చేశారు. ఈ మేరకు జీవో నెంబర్లు 1590, 1591, 1592 విడుదల చేశారు. డీజీపీ నివేదిక ఆధారంగా ముగ్గురు ఐపీఎస్‌లపై వేటు వేశారు. కాగా, ఈ వ్యవహారానికి సంబంధించి ఇప్పటికే ఏసీపీ హనుమంతరావు, ఇబ్రహీంపట్నం సీఐ సత్యనారాయణను డీజీపీ సస్పెండ్ చేశారు. వైసీపీ హయాంలో ముంబయి నటి కాదంబరీ జత్వానీని తప్పుడు కేసులో అరెస్ట్ చేసి ఇబ్బందులకు గురి చేశారని ముగ్గురు ఐపీఎస్ అధికారులపై అభియోగాలున్నాయి. ఇప్పటికే ఈ కేసులో ఓసారి విజయవాడ వచ్చి వెళ్లిన కాదంబరీ ఇటీవలే మరోసారి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేశారు. తనపై తప్పుడు కేసులు పెట్టి వేధించారని..

7లో..



## రేవంత్ రెడ్డికి ఐదేండ్లే ఎక్కువ

- కాంగ్రెస్ ఎక్కడా ఎక్కువ కాలం అధికారంలో లేదు




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అరకొర రుణమాఫీ ఘనత తన పుణ్యమేనని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. రుణమాఫీ అయిందో లేదో సీఎం సొంతూరు కొండారెడ్డిపల్లి చౌరస్తాలో చర్చకు సిద్ధమేనా అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావు సవాల్ విసిరారు. రైతు రుణమాఫీ జరిగితే సురేందర్ రెడ్డి ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడని ప్రశ్నించారు. సిద్దిపేట వెంకటాపురం గ్రామంలో 82మంది రైతులకు రుణమాఫీ కాలేదని వివరాలు పంపిస్తానని వాళ్లకు రుణ మాఫీ చేయాలన్నారు.

7లో..

## రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మా ఫైనల్స్

- టీపీసీసీగా మహేష్ కుమార్ గౌడ్ బాధ్యతల స్వీకరణ
- కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి
- సభలో సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పీసీసీ అధ్యక్షుడిగా తాను 38నెలల పాటు పోరాడానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన మహేశ్‌కుమార్ గౌడ్‌కు సీఎం రేవంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు. హైదరాబాద్ లోని గాంధీభవన్ లో టీపీసీసీ అధ్యక్షుడిగా

7లో..

## రాష్ట్రానికి వచ్చిన సీట్లను తిప్పిపంపడం దేనికి నిదర్శనం.?

- చంద్రబాబుపై జగన్ ఫైర్
- కొత్త ఎంబీబీఎస్ సీట్లను వద్దంటూ చంద్రబాబు లేఖ రాశారన్న జగన్
- ఆ లేఖను వెనక్కి తీసుకోవాలని డిమాండ్
- మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తున్నారంటూ ఆరోపణలు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** రాష్ట్రానికి ఎంబీబీఎస్ సీట్లు వస్తుంటే సంతోషించాల్సింది పోయి, వద్దంటూ చంద్రబాబు ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయడం దారుణమని వైసీపీ అధినేత జగన్ విమర్శించారు. పొరుగు రాష్ట్రాలు కొత్త మెడికల్ కాలేజీలు,

7లో..

## ప్రజాపాలన దినోత్సవం కాదు, ప్రజావంచన దినోత్సవం జరుపుకోండి

- ప్రజాపాలన దినోత్సవాలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందన
- విమోచన దినోత్సవం నిర్వహిస్తే భాగస్వాములమవుతామని ప్రకటన
- పరేడ్ మైదానంలో 'ఫోటో ఎగ్జిబిషన్' ను ప్రారంభించిన బండి సంజయ్




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సెప్టెంబర్ 17న కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవం ఎందుకు నిర్వహించడం లేదో సమాధానం చెప్పాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం పేరుతో

7లో..

# భక్తుల కనీస సౌకర్యాలు కల్పించడంలో
# మున్సిపల్ కౌన్సిల్ విఫలం

**- గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు చేయలేని దుస్థితి - యుద్ధప్రాతిపదికన తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలి**
**- మున్సిపల్ కౌన్సిల్ ఫోరం జిల్లా చైర్మన్ : వడ్లూరి గంగరాజు**



**కరీంనగర్(ప్రశ్న న్యూస్)** కరీంనగర్ జిల్లా,చొప్పదండి మున్సిపల్ కౌన్సిల్ ప్రజా కనీస అవసరాలు, హిందువులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించే గణేష్ నవరాత్రోత్సవాలలో చివరి ఘట్టమైన "వినాయక నిమజ్జనం"కార్యక్రమాన్ని నిర్వహించుకునేందుకు చొప్పదండి మున్సిపల్ కౌన్సిల్ భక్తులకు నిరాశను మిగిల్చిందని,గణేష్ నిమజ్జనానికి కనీస అవసరాలు కల్పించడంలో తీవ్రంగా విఫలమైనదని స్థానిక 6 వ వార్డు కౌన్సిలర్,మున్సిపల్ కౌన్సిల్ ఫోరం కరీంనగర్ జిల్లా చైర్మన్ వడ్లూరి గంగరాజు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చొప్పదండి పట్టణంలో భారీ ఎత్తున గణేష్ నిమజ్జనంలో భాగంగా గణేష్ శోభాయాత్రను ప్రతీ ఏటా అత్యంత భక్తి శ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహిస్తారని,చొప్పదండి పట్టణంలో డివైడర్ పనులతో రోడ్లు గుంతలు పడి శోభాయాత్ర నిర్వహించడానికి అనువుగా లేదని,ప్రజలకు/భక్తులకు సరైన వసతులు కల్పించాల్సిన మున్సిపల్ కౌన్సిల్ పూర్తిగా విఫలమైందని,ఒక వర్గం ప్రజలపై వివక్ష చూపుతోందని విమర్శించారు

ప్రతీ పండుగలకు సరైన వసతులు కల్పించాల్సిన బాధ్యత ఉన్నా బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు.ప్రతీ సంవత్సరం లక్షల రూపాయలను నిమజ్జనం ఏర్పాట్లకు ప్రజా సొమ్మును దుర్వినియోగం చేసి,కాంట్రాక్టర్ల కొమ్ముగాసి వారిపై ఉన్న ప్రేమ ప్రజల పైన లేదని వాపోయారు.నేడు వినాయక శోభాయాత్రను నిర్వహించేందుకు తక్షణమే యుద్ధప్రాతిపదికన రోడ్లపైన తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని మున్సిపల్ కౌన్సిల్ ఫోరం కరీంనగర్ జిల్లా చైర్మన్ వడ్లూరి గంగరాజు చొప్పదండి మున్సిపల్ కౌన్సిల్ ని డిమాండ్ చేశారు. వారి వెంట వడ్లూరి వెంకటస్వామి, వడ్లూరి అఖిల్,కల్లెపల్లి హరీష్, గడ్డం హరికృష్ణ,కనకట్ల రమేష్, మాచర్ల అజయ్,కోలపురి ప్రభాకర్,కోకల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## వినాయకునికి విశేష పూజలు





బడంగ్ పేట్ (ప్రశ్న న్యూస్) బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోని శ్రాసాయిబాలాజీ హోమ్స్ రోడ్ నంబర్ 8 లో గణేష్ ఉత్సవ సమితి, భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ రోజు జరిగిన అన్నప్రసాధ వితరణ కార్యక్రమానికి అత్యధిక భక్తులు హాజరైనట్లు పూజారి శ్రీరాంశర్మ తెలిపారు. గణేష్ నవరాత్రుల్లో భాగంగా గత తొమ్మిది రోజులుగా మండపం వద్ద గణపతి పూజలను అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు శర్మగారు తెలిపారు.

## పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను సన్మానించిన వినోద్ ముదిరాజ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని సన్మానించిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు వినోద్ ముదిరాజ్ ఆదివారం హైదారాబాద్ లోని గాంధీ భవన్లో పీసీసీ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనను కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా వినోద్ ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడిగా బీసీలకు అవకాశం ఇవ్వడం హర్షనీయమని, బీసీలకు పార్టీ పగ్గాలు అప్పజెప్పిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే కి,సోనియా గాంధీ కి, రాహూల్ గాంధీ కి, సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి కి ఈ సంధర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వినీత్, అఫ్రోజ్, మధు, మహేష్, శ్రీకర్, రాజేష్, సందీప్ ,మురళి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## దండాలయ్యా బొజ్జ గణపయ్యా



సుల్తాన్ బజార్ (ప్రశ్న న్యూస్) కృపారాంబాగ్ లోని వినాయక మండపం వద్ద ఆదివారం నాడు అన్నదాన ప్రసాధ వితరణ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. అన్నప్రసాధ వితరణ కార్యక్రమంలో భాగంగా ఆదివారం నాడు ప్రత్యేక పూజలో పాల్గోన్న శాంత్ కుమార్,సుచిత్ర దంపతులు స్వామి వారికి ఘనంగా పూజలను నిర్వహించి పలు రకాల వంటకాలను నైవేధ్యంగా సమర్పించిన అనంతరం భక్తులకు తీర్థ ప్రసాధాలను పంచారు. ఈ పూజా కార్యక్రమంలో వీనస్ అసోసియేషన్ సభ్యులు సందీప్ (రాజు) మురళీ (లడ్డు) సావంత్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గోన్నారు.

## *గణేష్ మండపాలను సందర్శించిన*
## ఆడం విజయ్ కుమార్



సీతాఫలమండి(ప్రశ్న న్యూస్) సీతాఫలమండి టీం యువ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఏర్పాటుచేసిన వినాయక మండపాన్నికి విచ్చేసిన మాజీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మాజీ కార్పొరేటర్ ఆడం విజయకుమార్ కు అసోసియేషన్ సభ్యులు శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా అడం విజయకుమార్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి గణేష్ మండపాల ఏర్పాటుతో యువకులలో భక్తి శ్రద్ధలు పెరిగాయని ప్రజలకు ఇబ్బంది కలగకుండా వినాయకుల నిమజ్జనం చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ కిరణ్ , మహేష్ , సన్నీ, దుర్గ, బాల, ప్రదీప్, శేఖర్, చింటు, రామ్ తదితరులు పాల్గొన్నారు.

## రావులచెరువు కట్ట శతవసంతాల గణపతి హెూమంలో పాల్గొన్న ఐటీ శాఖ మంత్రి-దంపతులు



**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని మున్సిపల్ పరిధిలోని రావులచెరువు కట్ట శతవసంత గజాన ఉత్సవాలకు ప్రత్యేక పూజలు ఆచార సాంప్రదాయాలను సనాతన ధర్మాలను భగవంతుని కృపకు తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని విఘ్నేశ్వరునికి గణపతి హెూమం నిర్వహించి ఆ కార్యక్రమములో పాల్గొన్న ఐటీ మంత్రి వారి సతీమణి శైలజ రామయ్యరు ప్రత్యేక పూజలు నిర్వహించి మంథని నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని గణపతి హెూమంలో పాల్గొన్నారు. గణపతి ఉత్సవాలు ప్రారంభించి మంథనిలో 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐటి మంత్రి దంపతులు ఇద్దరు పాల్గొనడం ఒక విశేషం. విఘ్నేశ్వరుడు సప్త లోకాలకు అధిపతి ఆయన ఆశీస్సులు ఐటీ మంత్రి దంపతులపై ఉండి మంథని నియోజక వర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేలా ఆయనకా భగవంతుని ఆశీస్సులు ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు గణపతి హెూమంలో పార్వతీపుత్ర లంబోదర విగ్నేశ్వర వినాయక సిద్ధిబుద్ధి వినాయక గణేశా అనేక పేర్లతో పిలిచే పార్వతి పుత్రుని సంబోధించే వినాయకుని ఆశీస్సులు మంథని నియోజకవర్గం ప్రజలు అందరిపై ఉండాలని శ్రీధర్ బాబు దంపతులు విశేష శ్రేష్ట పూజలు మమ్ములను కాపాడమని ఆ విఘ్నేశ్వరుని వేడుకున్నాడు ఈ కార్యక్రమంలో ఆయిల్ ప్రసాద్ శశిభూషణ్ కాచే, ఒద్నాల శ్రీనివాస్ ,మున్సిపల్ చైర్మన్ పెండ్లి రమాదేవి, సురేందర్ రెడ్డి మూల సరోజన, పురుషోత్తం రెడ్డి, పర్వతాలు యాదవ్ ,కొండ శంకర్, ఐ ఆర్ వి రాజు, కొత్త శ్రీనివాస్, కుడుదుల వెంకన్న, బండారి ప్రసాద్, నూకల బానయ్య, అని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు విఘ్నేశ్వరుని ఆశీర్వాదాలు పొందినారు.

## మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపిన మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బుడ్డ భాగ్యరాజ్ 'ఈద్ మిలాద్ ఉన్ నబీ' శుభాకాంక్షలు తెలిపారు. ప్రవక్త జీవితం మానవాళికి ప్రేమ, సోదరభావం, ధర్మంపై స్ఫూర్తి కలిగిస్తోందన్నారు. తోటివారికి విశ్వాసం, నమ్మకం, సంరక్షణ, కరుణతో సేవ చేసినప్పుడే ప్రవక్త లక్ష్యం నెరవేరుతుందని పేర్కొన్నారు. ఈ పర్వదినం ప్రతి ఒక్కరిలో శాంతి, సౌహార్ధాలను తీసుకురావాలని ఆకాంక్షించారు.మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని సన్మార్గంలో నడుస్తూ ఆయన బోధనలను సార్ధకం చేయాలని సూచించారు.

## టిపీసీసీ అధ్యక్షుడికి రాచాల సన్మానం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు.ఆదివారం హైదారాబాద్ లోని గాంధీ భవన్లో పీసీసీ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనను కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడిగా బీసీలకు అవకాశం ఇవ్వడం హర్షనీయమని, బీసీలకు పార్టీ పగ్గాలు అప్పజెప్పిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే కి,సోనియా గాంధీ కి, రాహూల్ గాంధీ కి, సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి కి ఈ సంధర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## *చందమామ హాస్పిటల్ ఆధ్వర్యంలో*
## ఉచిత వైద్య శిబిరం



**ధర్పల్లి(ప్రశ్నన్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం మర్రయి తండాలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మారుమూల గ్రామా లలో గల్ఫ్ కంట్రీలు సౌదీ దుబాయ్ కువైట్ లాంటి దేశాలు వెళ్లి రెండు మూడు సంవత్సరాలు అక్కడ గడిపి ఆ వాతావరణం అకస్మాత్తుగా సొంత దేశం వచ్చి వాతావరణం నిత్యాసం ఉండటంతో రకరకాల అనారోగ్యం పాలవుతున్నారని ఈ మధ్యలో ఒక ముగ్గురు చనిపోవడం జరిగింది. దాని విషయంలా కరోనా టైంలో ఇప్పుడు రకరకాల వాతావరణ చేంజ్ అవుతున్నాయి కాబట్టి ముందుగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవాలి కానీ ఈ మార్ముల ప్రాంతంలో ఎవరికి అలాంటి ఆలోచన ఉండదు కాబట్టి డాక్టర్లు ఇంటికి వచ్చి వైద్య పరీక్షలు నిర్వహించి తగిన సలహాలు సూచనలు చేయడం జరుగుతుంద ని వైద్యులు తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కులను అందజేసిన మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి



**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )** మెదక్ మండలం రాజ్ పల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ అన్న మార్గం సిద్దిరాములు మరియు హవెలిఘనపూర్ మండలం షమ్నాపూర్ గ్రామానికి చెందిన సిద్దిరాములు ఇటీవల ప్రమాదవశాస్తూ పిడుగు పడి చనిపోయారు.ఈ ఇద్దరు బిఆర్ ఎస్ పార్టీ మెంబర్షిప్ ఇన్సూరెన్స్ చేశారు, నామిని అయిన సిద్దిరాములు భార్య మార్గం రాధమ్మ,చెట్ల బోయిన సిద్దిరాములు భార్య బాలమణి ఈ ఇద్దరికీ 2 లక్షల చొప్పున రూ. 4,00,000/- బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును వారి ఇంటికి వెళ్లి ఆదివారం నాడు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కార్యకర్త కుటుంబానికి పార్టీ ఇన్సూరెన్స్ చెక్కు కొండత భరోసా నిస్తుందని అన్నారు. పార్టీ కార్యకర్త చనిపోతే రెండు లక్షల రూపాయల బీమా అందిస్తున్న ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు.ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు ఎం లావణ్య రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ మార్గం ఆంజనేయులు,మెదక్ పిఏసిఎస్ చైర్మన్ హన్మంత్ రెడ్డి, హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి,షమ్నాపూర్ మాజీ సర్పంచ్ లింగం, నాయకులు కిషన్ గౌడ్,ఎలక్షన్ రెడ్డి, నవీన్,రాములు, జహంగీర్,రాంరెడ్డి, రవీందర్ రెడ్డి, రవి, దుర్గయ్య, కిష్టయ్య గౌడ్, సిద్దయ్య,వినయ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా పీఆర్ స్టంటే..

ఢిల్లీ మద్యం పాలసీ కేసులో బెయిల్‌పై విడుదలైన సీఎం అరవింద్ కేజ్రీవాల్ తన పదవికి రెండురోజుల్లో రాజీనామా చేయనున్నట్లు ప్రకటించారు. ఆయన రాజీనామా ప్రకటనతో ఢిల్లీ రాజకీయాలు వేడెక్కాయి. ఆయన రాజీనామా ప్రకటన కేవలం పీఆర్ స్టంట్‌గా బీజేపీ అభివర్ణించింది. కోర్టు విధించిన షరతుల కారణంగానే ఆయన పదవికి రాజీనామా చేయాల్సి వస్తోందని బీజేపీ విమర్శించింది. బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారి మాట్లాడుతూ 'ఇది అరవింద్ కేజ్రీవాల్ పీఆర్ స్టంట్. ఆమ్ ఆద్మీ పార్టీ అవినీతి పార్టీగా పేరుపొందింది. పీఆర్ స్టంట్‌తో మళ్లీ ఇమేజ్‌ను పెంచుకోవాలని భావిస్తున్నారు. మన్మోహన్ సింగ్‌ను డమ్మీ ప్రధానిని చేసి తెరవెనుక ప్రభుత్వాన్ని నడిపిన సోనియా నమూనానే అమలు చేయాలనుకుంటున్నట్లు స్పష్టమవుతోంది. ఢిల్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఓడిపోతుంది. ఢిల్లీ ప్రజలు తన పేరుపై ఓట్లు వేయరని.. అందుకే వేరొకరిని బలిపశువును చేయాలనుకుంటున్నారు' అంటూ విమర్శించారు. మరో నేత మంజీందర్ సింగ్ సిర్సా మాట్లాడుతూ రెండురోజుల తర్వాత రాజీనామా చేస్తానని.. ప్రజా నిర్ణయంతోనే మళ్లీ సీఎం అవుతానని ప్రకటించారన్నారు. ఇది త్యాగం కాదని.. సీఎం కుర్చీపై వెళ్లలేరని.. ఏ ఫైల్‌పైనా సంతకం చేయొద్దని సుప్రీం ఉత్తర్వుల్లో ఉందని.. ఆయనకు మరో అవకాశం లేదన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో రాజీనామా చేయాల్సి వస్తుందన్నారు. భార్యను ఢిల్లీ సీఎం చేసేందుకు ఎమ్మెల్యేలందరినీ ఒప్పించేందుకు కేజ్రీవాల్ రెండు రోజుల సమయం తీసుకుంటున్నారని విమర్శించారు.

# సమ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర: జూలూరి గౌరీ శంకర్

**- నవోదయ అధ్యాపకులు డాక్టర్ శంకరమంచి శ్యాం ప్రసాద్ అభినందన సభలో వక్తలు**





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** నిర్మాణాత్మకమైన భవిష్యత్తు తరాన్ని రూపొందించడంలో ఉపాధ్యాయుని దే ప్రధాన బాధ్యత అని వక్తలు కొనియాడారు. హబ్సిగూడ లో హెూటల్ సుప్రభాత్ లో నవోదయ అధ్యాపకుడు డాక్టర్ శంకరమంచి శ్యాం ప్రసాద్ ఉద్యోగ విరమణ సందర్భంగా విద్యావేత్తలు కె. చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ వినయబాబు మాట్లాడుతూ శ్యాంప్రసాద్ సామాజిక స్పృహ కలిగిన ఉపాధ్యాయుడే కాకుండా బాధ్యత కలిగిన రచయిత అన్నారు. సంప్రదాయ సాహిత్యంలో ఆయనకు ఎంత పట్టు ఉన్నదో, ఆధునిక సాహిత్యంలోనూ అంతే పట్టు ఉందన్నారు విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో శ్యాంప్రసాద్ నిర్వహించిన పాత్ర గొప్పదన్నారు.సీనియర్ తెలుగు పండితులు శపాఠ్యపుస్తక రచయిత పల్లెర్ల రామ్ మోహన్ రావు సంపాదకత్వంలో శ్యాంప్రసాద్ జీవిత సాహిత్యాల పై వెలువడిన శంకరమంచీయం అభినందన సంచికను తెలంగాణ సాహిత్య అకాడమీ పూర్వ అధ్యక్షులు జూలూరి గౌరీ శంకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తుల్ని వెలుగుదీసి వారిచే రచన వ్యాసంగాన్ని కొనసాగింపజేసిన ఆదర్శ అధ్యాపకుడు డాక్టర్ శంకరమంచి అన్నారు. విషయాన్ని శ్రోతలను ఆకట్టుకునేలా చెప్పడంలోనూ శ్యాంప్రసాద్ సిద్ధహస్తుడని అన్నారు.పాలకుర్తి మాజీ సర్పంచ్ గంగు కృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థుల సామాజిక నేపథ్యాన్ని అర్థం చేసుకుని విషయం ఎంత గంభీరమైనదైనా వాళ్లకు మనసుకు ఎక్కేలా చెప్పడం శ్యాంప్రసాద్ ప్రత్యేకత అన్నారు.తరగతి గదిలో సమాజ ప్రతిబింబాన్ని దర్శించిన మేధావి, దార్శనికుడు,విద్యార్థులలో తెలుగు భాష,సంస్కృతుల పట్ల అవగాహన పెంపొందించడంలో శ్యాంప్రసాద్ చేసిన కృషి అభినందనీయం అని జనం సాక్షి ఎడిటర్ రెహమాన్ అన్నారు.ఆదర్శ అధ్యాపకులు మోతుకూరి నరహరి,చుక్కా రామయ్య వంటి మేధావుల ప్రభావంతో తన బోధన మరియు రచనా వ్యాసంగాన్ని కొనసాగించానని శ్యాం ప్రసాద్ అన్నారు.

ఈ సభలో శ్యాం ప్రసాద్ ను అతిథులు ఘనంగా సన్మానించారు.ఈ సభలో పూర్వ విద్యార్థులు డాక్టర్ నవీన్, డాక్టర్ సంజీవ్, పవన్, పద్మ, సందీప్, రమేష్ రాజా, సోమనాథ కళా పీఠం అధ్యక్షులు రాపోలు సత్యనారాయణ సభలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మహేష్, పల్లె వెంకన్న, ఎన్. విద్యుల్లత తదితరులు పాల్గొన్నారు.చిరంజీవి అక్షిత ఆలపించిన గేయాలు సభికులను ఎంతగానో అలరించాయి.

## ప్రధాని రేసులో ఉంటే మద్దతిస్తామని ప్రతిపక్షం ఆఫర్ ఇచ్చింది..! కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు..!



కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ప్రధానిగా రేసులో నిలిస్తే మద్దతు ఇస్తామంటూ ప్రతిపక్షం ఆఫర్ ఇచ్చిందని.. అయితే, తాను ఆ ఆఫర్‌ని తిరస్కరించానన్నారు. ప్రధానిమంత్రి కావడం తన ఆశయం కాదని చెప్పానన్నారు. నాగ్‌పూర్‌లో జరిగిన జర్నలిస్టుల అవార్డుల కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ఓ సంఘటన గుర్తుందని.. తాను ఎవరి పేరు చెప్పడం లేదన్నారు. మీకు ప్రధానమంత్రి కావాలని అనుకుంటే మద్దతిస్తామని చెప్పారన్నారు. తనకు మీరు నాకు ఎందుకు మద్దతు ఇవ్వాలి ? నేను ఎందుకు మీ మద్దతు తీసుకోవాలని ప్రశ్నించానన్నారు. పీఎం కావడం తన జీవితాశయం కాదని.. విశ్వాసానికి.. తన సంస్థకు విధేయుడినన్నారు. ఈ విషయంలో తాను రాజీపడనన్నారు.పదవి కంటే విశ్వాసం చాలా ముఖ్యమైందని గడ్కరీ అభిప్రాయపడ్డారు. రాజకీయాలతో పాటు జర్నలిజంలోనూ నైతిక విలువలు పాటించాలని గడ్కరీ సూచించారు. కమ్యూనిస్ట్ నేత ఏబీ బర్ధన్ ఆర్‌ఎస్‌ఎస్ వ్యతిరేకి అయినా.. ఆయనను గౌరవించాలని గడ్కరీ సూచించారు. నాగ్‌పూర్-విదర్భ ప్రాంతానికి చెందిన కీలక రాజకీయ నేతల్లో ఆయన ఒకరన్నారు. నిజాయితీ గల ప్రతిపక్షాన్ని గౌరవించాలని.. ఓ సీపీఐ నేతకు ఇదే విషయాన్ని చెప్పినట్లు గడ్కరీ తెలిపారు. నిజాయితీ లేని వ్యక్తికి గౌరవం అక్కర్లేదన్నారు. కామ్రేడ్ బర్ధన్ తన సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నారని, ప్రస్తుతం రాజకీయాలతో పాటు జర్నలిజంలో అలాంటి వ్యక్తులు లేరని గడ్కరీ పేర్కొన్నారు. న్యాయవ్యవస్థ, కార్యనిర్వాహక, శాసనసభ, మీడియా అనే నాలుగు స్తంభాలు నిజాయితీగా నడిచిన సమయంలోనే ప్రజాస్వామ్యం విజయం సాధిస్తుందని అభిప్రాయపడ్డారు.

## వేర్పాటువాదులు, మోస్ట్ వాంటెడ్ క్రిమినల్స్ రాహుల్ గాంధీని సమర్థిస్తారు

**-కేంద్ర మంత్రి రవనీత్ సింగ్ బిట్టూ**




కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ ఇటీవల అమెరికా పర్యటనలో చేసిన ప్రకటనపై కేంద్ర మంత్రి రవనీత్ సింగ్ బిట్టూ స్పందించారు. రాహుల్ గాంధీ భారతీయుడు కాదని, ఆయన తన జీవితకాలంలో అధిక సమయం విదేశాల్లోనే గడుపుతారని అన్నారు. విదేశీ పర్యటనల్లో భారత్ గురించి తప్పుగా మాట్లాడతారని, ఆయనకు దేశం పట్ల ప్రేమ లేదని దుయ్యబట్టారు. రవ్‌నీత్ బిట్టూ ఆదివారం బిహార్‌లోని భాగల్పూర్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. వేర్పాటువాదులు, బాంబులు, తుపాకీలు తయారుచేసేవారు, మోస్ట్ వాంటెడ్ పీపుల్ వంటి వారు మాత్రమే రాహుల్ గాంధీ వ్యాఖ్యలను ప్రశంసిస్తారని ఎద్దేవా చేశారు. విమానాలు, రైళ్లు, రహదారులను తగులబెట్టే దేశ శత్రువులే రాహుల్‌ను సమర్థిస్తారని వ్యాఖ్యానించారు. దేశానికి అతిపెద్ద శత్రువు, నెంబర్ వన్ టెర్రరిస్ట్‌ను ఎవరినైనా పట్టుకోవాలంటే అది రాహుల్ గాంధీ మాత్రమేనని మండిపడ్డారు. కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలకు వెళ్లినప్పుడు భారత్ గురించి చెడుగా మాట్లాడటం అలవాటుగా మారిందని కేంద్ర మంత్రి అర్జున్ రాం మేఘ్వాల్ అంతకుముందు ఆరోపించారు. ఈసీ వంటి భారత రాజ్యాంగ వ్యవస్థలను కూడా ఆయన తూలనాడుతుంటారని అన్నారు. బీజేపీ రిజర్వేషన్లను తొలగించేందుకు కుట్ర చేస్తోందని ఆరోపిస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల ప్రజల్లో రాహుల్ గాంధీ గందరగోళం సృష్టించారని దుయ్యబట్టారు. అసలు రిజర్వేషన్లను తొలగించాలనే ఆలోచన రాహుల్ గాంధీ మెదడులో ఉందనే విషయం ఇప్పుడు వెల్లడైందని మంత్రి పేర్కొన్నారు.

ఏపీలో ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారుల సస్పెన్షన్ %ూరాం ాబంజూవఅంఱఅశీఅ% ఎ ఏపీలో ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం సస్పెన్షన్ చేసింది. ముంబై నటి కాదంబరి జెత్వాని పై అక్రమంగా పెట్టిన కేసులో ముగ్గురు ఐపీఎస్ అధికారులు ప్రమేయం ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారణ కావడంతో వారిపై చర్యలు తీసుకున్నారు.

# ఘనంగా వినాయక చవితి వేడుకలు



నాగారం (ప్రశ్న న్యూస్) మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపల్ పరిధి ఎస్. వి నగర్ లోని సోనీ రెసిడెన్సీ అపార్ట్మెంట్ లో వినాయక చవితి సందర్భంగా ప్రెసిడెంట్ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

అనంతరం జరిగిన లడ్డు వేలం పాటలోలక్షా రెండు వేల ఐదువందల రూపాయలకు దీపికా కృష్ణ ప్రసాద్ లడ్డును దక్కించుకున్నారు.బ్యాండ్ బాజాల మధ్య వినాయకుని నిమజ్జనానికి తరలివెల్లారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు,



## హైతీలో భారీ అగ్ని ప్రమాదం.. ఇంధన ట్యాంకర్ పేలి 25 మంది దుర్మరణం



హైతీ దేశంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఇంధన ట్యాంకర్ పేలడంతో 25 మంది మృతి చెందారు. మరో 40 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. పెట్రోల్ ట్యాంకర్ అదుపుతప్పి పల్టీలు కొట్టడంతో.. స్థానికులు పెద్ద సంఖ్యలో ఆ పెట్రలో కోసం ఎగబడ్డారు. దాంతో ఒక్కసారిగా పెట్రోల్‌కు మంటలు అంటుకుని పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. దాంతో కొన్ని నిమిషాల్లోనే ఘోరం జరిగింది. కాగా హైతీ తాత్కాలిక ప్రధాని గ్యారీ కొనిల్ ఘటనా ప్రాంతాన్ని సందర్శించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని చెప్పారు.

## జగిత్యాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం.. బైక్స్‌ను ఢీ కొట్టిన ప్రైవేట్ బస్సు ఇద్దరి మృతి




జగిత్యాల : జగిత్యాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఓ ప్రైవేట్ బస్సుద్విచక్రవాహనాలను ఢీ కొట్టడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషాదకర సంఘటన జగిత్యాల రూరల్ మండలం పోలస వద్ద చోటు చేసుకుంది. రెండు ద్విచక్రవాహనాలను బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు స్పాట్స్ లోనే మృతి చెందగా.. మరో ఇద్దరు గాయపడ్డారు. పదేళ్ల బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. కాగా, టూ వీలర్ పై నుంచి బస్సు వెళ్లడంతో మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా నుజ్జు నుజ్జు అయ్యాయి. బస్సు డ్రైవర్ పరారయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను జగిత్యాల జిల్లా హాస్పిటల్‌కు తరలించారు. మృతుల వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## ఇంజినీర్ రషీద్ విడుదల అందుకే.. మోదీ సర్కారుపై ఫరూక్ అబ్దుల్లా ఫైర్



జమ్ముకశ్మీర్‌లోని బారాముల్లా ఎంపీ ఇంజినీర్ రషీద్ జైలు నుంచి విడుదల కావడంపై నేషనల్ కాన్ఫరెన్స్ (%చీజ%) పార్టీ చీఫ్, జమ్ముకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లా స్పందించారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా రషీద్‌ను విడుదల చేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రంలోని ముస్లింలను విడుగొట్టేందుకే అసెంబ్లీ ఎన్నికల ముందు రషీద్‌ను జైలు నుంచి విడుదల చేశారని ఆరోపించారు. ఒకప్పుడు పాకిస్థాన్ జిందాబాద్ అంటూ నినదించిన వాళ్లే ప్రస్తుతం బీజేపీతో జత కట్టారని మండిపడ్డారు. గతంలో అంటే 1987లో జమ్ముకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అక్కడ చోటుచేసుకున్న పరిణామాలను ఫరూక్ అబ్దుల్లా గుర్తుచేశారు. నాడు పాకిస్థాన్ జిందాబాద్ అంటూ నినదించిన వారితోనే నేడు కలిశారని బీజేపీపై ఆయన నిప్పులు చెరిగారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీతో జతకట్టిన నేషనల్ కాన్ఫరెన్స్ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే.. కాశ్మీర్ లోయలో ఉగ్రవాదం మళ్లీ పేట్రేగిపోతుందని శనివారం ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. 2019లో ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందని, అయినా రాష్ట్రంలో ఉగ్రవాద కార్యకలాపాలు ఇంకా కొనసాగుతున్నాయని ఈ సందర్భంగా ఫరూక్ అబ్దుల్లా గుర్తుచేశారు. ఉగ్రవాదుల చేతికి ఆయుధాలు ఎలా వస్తున్నాయని ఆయన సందేహం వెలిబుచ్చారు. ఎన్నికల ముందు ఇంజినీర్ రషీద్ జైలు నుంచి విడుదలవుతున్నారంటే ఆయన కచ్చితంగా బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లకు చెందిన వ్యక్తేనని వ్యాఖ్యానించారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బారాముల్లా లోక్‌సభ స్థానం నుంచి.. మాజీ సీఎం ఒమర్ అబ్దుల్లాపై ఇంజినీర్ రషీద్ భారీ అధిక్యంతో గెలిచారు. ఉగ్రవాదులకు నిధులు, ఆయుధాలు సమకూరుస్తున్నారనే ఆరోపణలపై కొన్ని రోజుల క్రితం ఇంజినీర్ రషీద్‌ను అరెస్ట్ చేశారు. అప్పటి నుంచి తీహార్ జైల్లో ఉన్న ఆయనకు బెయిల్ లభించడంతో తాజాగా జైలు నుంచి విడుదలయ్యారు. ఈ నేపథ్యంలో ఫరూక్ అబ్దుల్లా పైవిధంగా స్పందించారు. కాగా, జమ్ము కశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఈ నెల 18, 25, అక్టోబర్ 5వ తేదీల్లో మూడు విడతల్లో జరగనుంది. ఫలితాలు అక్టోబర్ 8న వెలువడనున్నాయి.

## గోవిందరాజస్వామివారి ఆలయంలో శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ



తిరుపతి : తిరుపతి గోవిందరాజస్వామి వారి పవిత్రోత్సవాల్లో భాగంగా ఆదివారం శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి, తోమాలసేవ, సహస్రనామార్చన నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వామివారి ఉత్సవర్లను యాగశాలకు తీసుకు వచ్చి వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, కొబ్బరినీళ్లు, తేనె, పసుపు, చందనంలతో అభిషేకం నిర్వహించారు. మూలవర్లకు, ఉత్సవర్లకు, ఉప ఆలయాలకు, పరివార దేవతలకు విమానప్రాకారానికి, ధ్వజస్తంభానికి, శ్రీ మఠం ఆంజనేయస్వామివారికి పవిత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్ద జీయర్‌స్వామి, ఆలయ డిప్యూటీ ఈవో శాంతి, సూపరింటెండెంట్ మోహన్‌రావు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనంజయ పాల్గొన్నారు.

## ఈ 17న గణనాథుడి నిమజ్జనాలు.. అర్ధరాత్రి 2 వరకు మెట్రో రైల్ సేవలు



వినాయకుడి నిమజ్జనాల నేపథ్యంలో హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఈ నెల 17న పెద్ద ఎత్తున గణపతి నిమజ్జనోత్సవం జరగనున్న నేపథ్యంలో అర్ధరాత్రి 2 గంటల వరకు మెట్రో రైళ్లు నడుపాలని నిర్ణయించింది. ఆ మేరకు ఒక ప్రకటన చేసింది. మెట్రో లైన్‌లలోని ప్రతి స్టార్టింగ్ స్టేషన్ నుంచి రాత్రి ఒంటి గంటకు చివరి రైలు బయలుదేరుతుందని తెలిపింది. నిమజ్జనం ముగిసే వరకు అవసరాన్ని బట్టి అదనపు రైళ్లు కూడా నడిపిస్తామని మెట్రో రైల్ సంస్థ స్పష్టం చేసింది.


## వినాయక విగ్రహం మీదపడి ట్రాక్టర్ డ్రైవర్ మృతి




మేడ్చల్ మల్కాజిగిరి, సెప్టెంబరు 15 : వినాయక నిమజ్జనంలో అపశృతి చోటు చేసుకుంది. నిమజ్జనం చేసేందుకు వెళ్లిన ట్రాక్టర్ డ్రైవర్‌పై వినాయక విగ్రహం పడటంతో ప్రమాదవశాత్తు నీటి మునిగి మృతి చెందాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మేడ్చల్ మండల పరిధిలోని రాజొల్లారం తండాకు కరంటోడ్ లక్ష్మణ్(28) ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కాగా, తండాలో ప్రతిష్టించిన వినాయకుడిని పటేల్ చెరువులో నిమజ్జనం చేసేందుకు స్థానికులతో కలిసి వెళ్లాడు. నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా ప్రమాదవశాత్తు అతడిపై వినాయక విగ్రహం పడింది. దీంతో నీటి మునిగి మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. లక్ష్మణ్ మృతితో తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# బాక్స్ ఆఫ్ బోన్స్.. ఇప్పటికీ మిస్టరీగానే..!

అది 1992 మార్చి 30. అమెరికాలోని వ్యోమింగ్‌లోని థర్మోపోలిస్‌లో నివాసముంటున్న న్యూవెల్ సెషన్స్ ఇంట్లో ఉన్నట్టుండి గందరగోళం మొదలైంది. న్యూవెల్, అతడి స్నేహితులు కలసి.. ఓ పాత ట్రంకు పెట్టె తాళాన్ని పగలగొడుతున్నారు. గత ఆరేళ్లుగా అందులో ఏముందనే వారి కుతూహలం.. ఆ పనికి ఉసిగొల్పింది. తాళం ఊడింది. తలుపు తెరుచుకుంది. పాక్షికంగా కప్పిన ప్లాస్టిక్ కవర్‌ను తీసి చూస్తే.. అందులో ఒక బ్యాగ్.. ఆ బ్యాగ్‌లో ఓ మనిషి అస్థిపంజరం విడి భాగాలు ఉన్నాయి. అంతా షాక్. ఒక్కమాటలో చెప్పాలంటే గజగజా వణికిపోయారు. ఆ షాక్‌లోనే న్యూవెల్ భార్య డైసీ.. 'ఇప్పుడు ఏం చేద్దాం' అంది. 'గొయ్యి తవ్వి పూడ్చిపెట్టడం బెటర్' అన్నారంతా. అది మరింత నేరం కావచ్చని డైసీ హెచ్చరించింది. దాంతో న్యూవెల్.. ఆ ట్రంక్ పెట్టెను అక్కడ వదిలిపోయిన తన స్నేహితుడు గాబీ కోసం పరుగుతీశాడు.గాబీ ఎదురు పడగానే.. ట్రంక్ పెట్టె గురించి ఆరా తీసి.. అతడి హావభావాలను గమనించాలనుకున్నాడు. గాబీ 1986లో న్యూవెల్‌కి ఓ షెడ్‌ని అప్పగించాడు. వెళ్తూ వెళ్తూ కొన్ని వస్తువుల్ని అందులో వదిలేసి వెళ్లాడు. వాటిలో ట్రంకు పెట్టె ఒకటి. వదిలేసిన వస్తువుల్ని తీసుకెళ్లడానికి గాబీ చాలా సార్లు షెడ్‌కు వచ్చాడు కానీ..ఆ ట్రంక్ పెట్టెను తీసుకెళ్లే ప్రయత్నమైతే చెయ్యలేదు. 'ఎందుకు?' అని న్యూవెల్ అడగనూ లేదు. ఇప్పుడు గాబీని కలసిన న్యూవెల్.. 'షెడ్‌లో నువ్వు వదిలిపెట్టిన ట్రంక్ పెట్టె గుర్తుందా?' అని అడిగాడు. 'గుర్తుంది.. కానీ దాన్ని నేనెప్పుడూ తెరవలేదు. కొన్నప్పుడే దాని తాళంచెవి మిస్ అయ్యింది. డమ్మీ కీస్‌తో చాలా సార్లు ట్రై చేశా.. కానీ ఓపెన్ కాలేదు..' అంటూ ఎలాంటి తొణుకూ బెణుకూ లేకుండా సమాధానమిచ్చాడు గాబీ.అందులో మనిషి అస్థిపంజరం ఉందని న్యూవెల్ చెప్పగానే.. 'వేళాకోళాలు వద్దు బ్రదర్' అంటూ పెద్దగా నవ్వాడు గాబీ. తాను తమాషా చేయడం లేదని నమ్మించడానికి న్యూవెల్‌కి చాలా సమయమే పట్టింది. అయితే గాబీ సమాధానాల మీద న్యూవెల్‌కి నమ్మకం కుదరలేదు. వెంటనే న్యూవెల్.. జాన్ లమ్లీ అనే అధికారి సాయాన్ని కోరాడు. అతడి సమక్షంలోనే వివిధ పరీక్షల కోసం అస్థిపంజరం ల్యాబ్‌కి తరలింది. ఎడమ పుర్రెలో, ఎడమ భుజంలో బుల్లెట్స్ ఉన్నట్లు ఎక్స్‌రేలు తేల్చాయి. దాంతో పుర్రె ఆకారాన్ని బట్టి చనిపోయిన వ్యక్తి ఊహచిత్రాలను గీయించి .. విడుదల చేశారు పోలీసులు. దీనిపై పత్రికలు కూడా ప్రత్యేక శ్రద్ధచూపించాయి.లమ్లీ వెంటనే.. గాబీని కలసి, తన స్టైల్‌లో ప్రశ్నించాడు. అప్పుడు కూడా గాబీ తడబడలేదు. 'చాలా సార్లు పెట్టె ఓపెన్ చేయడానికి ప్రయత్నించాను. కానీ కుదర్లేదు. దాన్ని ఎక్కడ కొన్నానో గుర్తులేదు. కానీ.. అది 1973 నాటి పెట్టె' అని బదులిచ్చాడు. దాంతో వెంటనే లమ్లీ.. అస్థిపంజరాన్ని చెయెన్నెలోని వ్యోమింగ్ స్టేట్ క్రైమ్ ల్యాబ్‌కు అప్పగించాడు. అక్కడి ల్యాబ్ అధికారి శాండీ మేస్.. ఆ అస్థిపంజరం ఒక పురుషుడిదని, సుమారు 5.9 పొడవు ఉంటాడని తేల్చాడు. అప్పుడే దర్యాప్తు చేస్తున్న అధికారులకు.. గాబీ మిసిసిపీలో ఆత్మహత్య చేసుకున్నాడనే వార్త అందింది. దాంతో ఈ హత్యకు గాబీకి కచ్చితంగా సంబంధం ఉందని తేలినా.. గాబీ లేకుండాపోవడంతో ట్రంక్ పెట్టె కేసుకు బ్రేక్ వ డి న ట్ట ు ం ది. అప్పట్లో లయోవా వాసి షెల్లీ స్టాట్లర్(16), ఆమె తండ్రి ఈ కేసుపై ప్రత్యేక దృష్టి పెట్టారు. 'బహుశా ఆ అస్థిపంజరం మీ తాత జోసెఫ్ ముల్వానీది కావచ్చ'ని స్టాట్లర్ తండ్రి పదేపదే అనుమానించాడు. అయితే అప్పట్లో స్టాట్లర్ పెద్దగా పట్టించుకోలేదు. ఏళ్లు గడిచేకొద్దీ.. స్టాట్లర్‌కు తన కుటుంబ చరిత్రపై ఆసక్తి పెరిగింది. ఒకసారి తన అమ్మమ్మ మేరీ అలైస్.. తన భర్త జోసెఫ్ ముల్వానీని తన కొడుకు జాన్ డేవిడ్ మోరిస్ చంపేసి ఉంటాడని బాధపడింది. తన తాత గురించి ఎన్నో ఎంక్వైరీలు చేసిన స్టాట్లర్‌కు 2017 వచ్చేసరికి.. ఆ అస్థిపంజరం తన తాత జోసెఫ్‌దేననే నమ్మకం బలపడింది. వెంటనే తన తల్లి కేథరిన్ డీఎన్‌ఏతో సరిచూడాలని అధికారులకు సిఫారసు చేసింది. అదే ఏడాది అక్టోబర్ 19న కేథరిన్ నుంచి డీఎన్‌ఏ నమూనా తీసుకున్నారు అధికారులు. అనుకున్నట్లే ఆ అస్థిపంజరం జోసెఫ్ ముల్వానీదే కావడంతో జాతీయస్థాయిలో ఈ కేసు మరోసారి వార్తలకు ఎక్కింది. జోసెఫ్ ముల్వానీ ఎవరో కాదు.1941 నాటి ఇల్లినాయిస్ నేషనల్ గార్డ్‌లోని 130వ పదాతిదళంలో సభ్యుడు. 2వ ప్రపంచ యుద్ధం సమయంలో పసిఫిక్ థియేటర్‌కి పోరాటయోధుడిగా వెళ్లాడు. తర్వాత కాలిఫోర్నియాలో రైల్‌రోడ్ వర్కర్ అయ్యాడు. మేరీ అలైస్‌ను వివాహం చేసుకున్నాడు. కేథరిన్, ఓఓ, పాట్రిక్ అనే ముగ్గురు పిల్లలు కూడా ఉన్నారు. మరి మోరిస్ ఎవరు? మేరీ అలైస్ మొదటి భర్త కొడుకే జాన్ డేవిడ్ మోరిస్. 1963లో జోసెఫ్ లయోవాలో ఇల్లు కొని, అందులోకి కుటుంబంతో సహా మకాం మార్చాడు. ఉన్నట్టుండి జోసెఫ్ అదృశ్యమయ్యాడు. అప్పుడే 16 ఏళ్ల మోరిస్.. జోసెఫ్‌ను హత్య చేసి పాతిపెట్టి ఉంటాడని, ఆ తర్వాత తవ్వి శరీరభాగాలను పెట్టెలో పెట్టి.. థర్మోపోలిస్ తీసుకుని వెళ్లి ఉంటాడని స్టాట్లర్ కుటుంబం భావించింది.ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే.. మోరిస్, గాబీ ఒక్కరే కావడం. మోరిస్ ఒక్కో ప్రాంతంలో ఒక్కో పేరుతో చలామణీ అయ్యాడని దర్యాప్తులో తేలింది. దాంతో గాబీ ఆత్మహత్య కూడా ఒక డ్రామా కావచ్చనే అనుమానాలు బలపడ్డాయి. అయితే నిజం బయటపడక మునుపే.. న్యూవెల్(ట్రంక్ పెట్టె ఓపెన్ చేసిన వ్యక్తి) 2003న, 2009లో మేరీ అలైస్(జోసెఫ్ భార్య) కన్నుమూశారు. 2019 మార్చి 29న వ్యోమింగ్‌లోని బల్లార్డ్ ఫ్యునరల్ హోమ్‌లో జోసెఫ్ కుటుంబ సమక్షంలో పూర్తి సైనిక స్మారక లాంఛనాలతో గౌరవప్రదంగా జోసెఫ్ అంత్యక్రియలు జరిగాయి. మొత్తానికీ ఈ కథలో గాబీ అలియాస్ మోరిస్ ఏమయ్యాడు? అసలు స్టెప్ ఫాదర్ అయిన జోసెఫ్‌ను ఎందుకు చంపాడు? అనేది మాత్రం మిస్టరీగానే మిగిలిపోయింది.




## ఇవి కూడా అల్జీమర్స్ లక్షణాలేనట!!



మామూలు మతిమరపునకు, అల్జీమర్స్‌కీ తేడా చాలామందికి తెలిసిందే. అయినా చెప్పుకోవాలంటే ఏదైనా ఒక వస్తువు ఎక్కడ పెట్టామో మరచిపోవడం మతిమరపు అయితే... అసలు ఆ వస్తువనేదొకటుంటుందనే కాన్సెప్ట్‌నే మరచిపోవడం అల్జీమర్స్. ఉదాహరణగా చెప్పాలంటే... కారు తాళాలను మరచిపోవడం మతిమరపైతే... అసలు కారు డ్రైవింగ్‌నే మరచిపోవడం అల్జీమర్స్ అనుకోవచ్చు.పెద్ద వయసు వచ్చాక చేసే ఆ ఐదు రకాల పనులు అల్జీమర్స్‌ను సూచిస్తాయంటున్నారు లాస్ ఏంజిలిస్‌లోని యూనివర్సిటీ ఆఫ్ సదరన్ కాలిఫోర్నియా (యూఎస్‌సీ)కు చెందిన పరిశోధకులు. వారు చెప్పేదాన్నిబట్టి... కాస్త వయసు పైబడ్డాక చేసే పనులు వారిలో అల్జీమర్స్ వచ్చే సూచనలను పట్టి ఇస్తుంటాయని యూఎస్‌సీ అధ్యయనవేత్తలు చెబుతున్నారు. వాటిల్లో కొన్ని సూచనలివి...

1. దుస్తులు తొడుక్కోవడంలో శుభ్రత పాటించకపోవడం, బట్టలు నీట్‌గా ధరించకపోవడం... వీళు పొందిగ్గా కాకుండా నిర్లక్ష్యంగా, మురికిగా దుస్తులు తొడుక్కుంటుంటారు. 2. పార్కింగ్ చేస్తున్నప్పుడు వాహనాన్ని కుదురుగా కాకుండా... ఎలా పడితే అలా పార్కింగ్ చేస్తుంటారు.

3. మంచి ఆరోగ్యకరమైన హాస్యాన్నీ, మంచి అభిరుచితో ఉండే హ్యూమర్ ను కాకుండా... ఒకరు బాధిస్తుంటే ఇతరులు బాధపడుతుంటే చూసి ఆనందించే తరహా హాస్యాన్ని (బ్యాడ్ టేస్ట్ హ్యూమర్ ను / అపహాస్యాలను) ఇష్టపడుతుంటారు. 4. అందరి ముందూ మాట్లాడే సమయంలో పాటించాల్సిన నియమాలు పాటించకపోవడం వంటివి చేస్తుంటారు. ఉదాహరణకు మాట్లాడే సమయంలో విచక్షణ పాటించకుండా ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడటం, పిల్లల ముందు మాట్లాడకుండా ఉండాల్సినవి కూడా మాట్లాడటం, వారి ముందర ఉచ్చరించకుండా ఉండాల్సిన అవాచ్యాలను, అశ్లీల పదాలను పలుకుతుంటారు.

5. అన్నింటికంటే ముఖ్యంగా ఇవ్వకూడని వారికి ఇష్టం వచ్చినంత పెద్దమొత్తంలో డబ్బులు ఇస్తుంటారు. ఇలా చేయడం ద్వారా కొన్ని సమస్యల్లోనూ చిక్కుకుంటుంటారు. కాబట్టి ఓ వయసు దాటక ఇవన్నీ అసంకల్పితంగానూ, చాలా ఎక్కువగానూ చేస్తూ ఉంటే... ఎందుకైనా మంచిది... ఒకసారి డాక్టర్ / న్యూరాలజిస్ట్‌కు చూపించడం చాలా మేలు చేసే అంశం.

## ఇవన్నీ కలిపి బోన్‌లెస్ చికెన్ ముక్కల్ని బొగ్గు మీద కాల్చి తింటే!

చికెన్ కర్రీ, చికెన్ బిర్యానీ బోర్ కొట్టాయా? అయితే బోన్‌లెస్ చికెన్ ముక్కలతో ఇలా ఇండోనేషియన్ వంటకాన్ని ఇంట్లోనే తయారు చేసుకోండి!ఇండోనేషియన్ సటే

**తయారీకి కావలసిన పదార్థాలు:**బోన్‌లెస్ చికెన్ ముక్కలు కేజీ,కబాబ్ స్టిక్స్ ఆరు (చల్లటి నీటిలో రెండు గంటలపాటు నానబెట్టుకోవాలి,కీరా ఒకటి, ఉల్లిపాయ ఒకటి,ఆయిల్ వేయించడానికి సరిపడా.

**మ్యారినేషన్ కోసం:**నూనె మూడు టేబుల్ స్పూన్లు,నిమ్మగడ్డి రెండు రెమ్మలు,వెల్లుల్లి రెబ్బలు రెండు,పసుపు రెండు టీస్పూన్లు,ధనియాల పొడి టీస్పూను,కారం టీస్పూను,ఉప్పు రుచికి సరిపడాతేనె రెండు టేబుల్ స్పూన్లు,

**తయారీ...:**చికెన్ ముక్కలను శుభ్రంగా కడిగి.. మ్యారినేషన్ కోసం తీసుకున్న పదార్థాలన్నీ వేసి కలిపి ఆరుగంటలపాటు నానబెట్టుకోవాల.నానిన చికెన్ ముక్కలను కబాబ్ స్టిక్స్‌కు గుచ్చి బొగ్గు మీద కాల్చాలి.

రెండు పక్కల కాలిన తరువాత కొద్దిగా ఆయిల్ రాసి మరో ఐదు నిమిషాలు మగ్గనివ్వాలి.కీరా, ఉల్లిపాయ ముక్కలు, ఏదైనా సాస్‌తో వేడివేడిగా సర్వ్ చేసుకోవాలి.



బ ర ు వు తగ్గడానికి తీసుకునే ఆహార పానీయాల్లో గ్రీన్ టీ మెరుగ్గా పనిచేస్తుంది. గ్రీన్ టీ ఎంత పాపులర్ అంటే, 'డైట్' అనే పదాన్ని ప్రస్తావించినప్పుడు, గ్రీన్ టీ అందులో తప్పకుండా ఉంటుంది" అని న్యూట్రిషనిస్టులు, డాక్టర్లు చెబుతున్నారు.కామెల్లియా సినెన్సిస్ మొక్క నుండి తయారైన గ్రీన్ టీకి.. ఆకుపచ్చ రంగు కారణంగా దానికి ఆ పేరు వచ్చింది. యాంటీ ఆక్సిడెంట్ల పవర్‌హౌస్‌గా పేరు తెచ్చుకున్న గ్రీన్ టీ నిజంగా బరువు తగ్గడంలో ఎంతవరకూ సహాయపడుతుందో తెలుసుకుందాం?గ్రీన్ టీ వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరుగుతుందని పరిశోధనలు చెబుతున్నాయి. టైప్ 2 డయాబెటీస్ వచ్చే రిస్క్ తగ్గుతుందని ఈ పరిశోధనల వల్ల తెలుస్తోంది. దంతాల ఆరోగ్యానికి గ్రీన్ టీ బాగా పని చేస్తుంది. నోటి దుర్వాసన, దంతక్షయం, వివిధ రకాల చిగుళ్ళ వ్యాధులు కలిగించే బ్యాక్టీరియాని గ్రీన్ టీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ నశింప చేస్తాయి. నోటి కాన్సర్ వచ్చే రిస్క్‌ని కూడా గ్రీన్ టీ తగ్గించగలదని తెలుస్తోంది. -బరువు తగ్గడానికి గ్రీన్ టీ పరోక్షంగా ఉపయోగపడుతుంది. ఎందుకంటే వేడి లిక్విడ్ తాగడం వలన ఆహారం తీసుకోవాలనే కోరికను తగ్గిస్తుంది. అలా అని గ్రీన్ టీలో తేనెను అతిగా జోడించ కూడదు. -అలాగే మంచిది కదా అని గ్రీన్ టీని అతిగా తాగడం మంచిది కాదు. ఎందుకంటే దానివల్ల దుష్ప్రభావాలు కలగవచ్చు.

## గ్రీన్ టీ ఎంత మంచిది?
## నిజంగానే బరువు తగ్గుతారా?



# క్యాన్సర్ మందుతో గుండెపోటుకూ చికిత్సా!?

అదో క్యాన్సర్ మందు. కానీ ఓ పరిశోధనలో భాగంగా వాడినప్పుడు అది గుండెపోటునూ నివారించనున్నట్లు తేలింది. కాకపోతే ప్రస్తుతం ఎలుకల మీద. అది మానవుల్లోనూ అదే తరహాలో పనిచేయనుందని నిర్ద్వంద్వంగా తేలడంతో భవిష్యత్తులో గుండెపోటునూ నివారించగలదనే ఆశాభావం శాస్త్రవేత్తల్లో వ్యక్తమవుతోంది. అదే జరిగితే భవిష్యత్తులో దాదాపుగా గుండెపోట్లు పూర్తిగా నివారితమయ్యే అవకాశం ఉంది. అదెలాగో చూద్దాం.'మైటోజెన్ యాక్టివేటెడ్ కైనేజ్ ఇన్హిబిటర్' అనేది ఒక ఎంజైమ్ వంటి జీవరసాయనం. దీన్నే సంక్షిప్తంగా 'ఎమ్‌ఈకే ఇన్హిబిటర్' పిలుస్తారు. ఇది మెలనోమా అనే చర్మ క్యాన్సర్, మలద్వార పెద్దపేగు క్యాన్సర్ వంటి కొన్ని క్యాన్సర్లలో ఓ ఔషధంగా ఉపయగపడుతుంది. ఈ క్యాన్సర్లకు గురైనప్పుడు... అవి విపరీతంగా, అసంఖ్యాకంగా పెరిగిపోయేందుకు కొన్ని రకాల హార్మోనులు దోహదం చేస్తుంటాయి. ఎమ్‌ఈకే ఇన్హిబిటర్... ఆ హార్మోన్లకు అడ్డుపడి... ఆ క్యాన్సర్ గడ్డలు పెరగకుండా చేస్తుంది. ఇలా క్యాన్సర్ గడ్డల పెరుగుదలను ఆపేసే ఇదే ఔషధం... ఇప్పుడు గుండెపోటునూ నివారిస్తుందని పరిశోధకులు ఆశిస్తున్నారు.


### గుండెపోటులో ఏం జరుగుతుంది?

### ఎందుకొస్తుంది?

గుండెకు కూడా రక్తం అవసరం. దాని ద్వారానే గుండె కండరానికి పోషకాలు, ఆక్సిజన్ అందుతుంటాయి. గుండె కండరానికి రక్తాన్ని సరఫరా చేసే ధమనులను 'కరొనరీ ఆర్టరీస్' అంటారు. వయసు పెరుగుతున్న కొద్దీ రక్తనాళాల్లో ఎంతోకొంత కొవ్వులు చేరుతుంటాయి. ఇలా చేరే కొవ్వులను 'ప్లాక్' అంటుంటారు. మిగతా రక్తనాళాల్లో ప్లాక్ చేరడం అంత త్వరగా అనర్థాలు కలిగించకపోవచ్చుగానీ... గుండె కండరానికి అవసరమైన రక్తం అందకపోతే అది చచ్చుబడిపోవడం వెంటనే ప్రారంభమవుతుంది. ఒకసారి చచ్చుబడిన కండరం మళ్లీ నార్మల్‌గా మారడం దాదాపుగా జరగదు. అలా కండరం చచ్చుబడిపోవడంతో గుండె నుంచి మిగతా అన్ని అవయవాలకూ రక్తప్రసరణ తగ్గిపోతుంది. ఫలితంగా మిగతా అన్ని అవయవాలూ (ముఖ్యంగా మెదడు) చచ్చుబడిపోతాయి. దాంతో మరణం సంభవిస్తుంది.


### శాస్త్రవేత్తలు ఏం చూశారంటే...?

ఇటీవల శాస్త్రవేత్తలు ఓ పరిశోధన నిర్వహించారు. కొన్ని ఆరోగ్యకరమైన ఎలుకలకు రెండు వారాల పాటు ప్రతిరోజూ ఆ మందును ఇంజెక్షన్‌తో ఇస్తూ పోయారు. అటు తర్వాత గుండె ప్రధాన గదుల పనితీరును నిశితంగా పరిశీలించారు. గుండె ఛాంబర్లలోకి ఎంత రక్తం వస్తోంది... అదంతా సమర్థంగా పంప్ అవుతోందా లేదా అన్న అంశాన్నీ జాగ్రత్తగా చూశారు. మందు ఇవ్వని ఎలుకల కంటే మందు వాడిన ఎలుకల్లో 7.7 ఎమ్‌ఎల్ రక్తం అదనంగా ప్రవహించడాన్ని గమనించారు.ఇంజెక్షన్ ఇవ్వని వాటిల్లో 16 ఎమ్‌ఎల్ తగ్గింది. అంతేకాదు... గుండెపోటుకు గురైన ఎలుకలకూ ఇదే మందు ఇచ్చి చూసినప్పుడు వాటిలో దాదాపు 90 శాతం ఎలుకలు మరో రెండు వారాలపాటు మామూలుగానే జీవించాయి. ఇవ్వని ఎలుకల్లో కేవలం 70 శాతమే రెండు వారాలు బతికాయి. ఈ ఫలితాలు పరిశోధకులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేయడంతో పాటు మరిన్ని కొత్త పరిశోధనలకు దారులు తెరిచాయి. బ్రిటిష్ హార్ట్ ఫౌండేషన్ నిధులు అందించి, నిర్వహించిన ఈ పరిశోధనలో పాలు పంచుకున్న ప్రొఫెసర్ పావులో మదేదూ మాట్లాడుతూ... "ఈ ఫలితాలు మమ్మల్ని ఎంతగానో అబ్బురపరిచాయి.హార్ట్ అటాక్‌లో గుండె కండరానికి పోషకాలు అందక అది మరణిస్తుంది. కానీ ఈ మందు ఇవ్వడం వల్ల తగిన సమయంలోనే (విత్ ఇన్ ద క్రిటికల్ టైమ్) కొత్త రక్తనాళాలు పుట్టుకురావడం... గుండె కండరాన్ని చచ్చుబడనివ్వకుండా చేయడం జరిగాయి. మానవుల గుండె కండరాలపైనా ఇది అలాంటి ఫలితమే కలిగించనుందని మా ప్రాథమిక పరిశీలనలో వెల్లడయ్యింది" అని పేర్కొన్నారు. ఈ పరిశోధన ఫలితాలన్నీ 'జర్నల్ ఆఫ్ క్లినికల్ ఇన్వెస్టిగేషన్' అనే ప్రముఖ మెడికల్ జర్నల్‌లో చోటుచేసుకున్నాయి. ఈ పరిశోధనల నేపథ్యంలో కొద్దిరోజుల్లో ఇదే తరహా పరిశోధనలను మానవులపైనా నిర్వహించేందుకు (హ్యూమన్ ట్రయల్స్‌కు) సన్నాహాలు జరుగుతున్నాయి.



### ఎమ్‌ఈకే ఇన్హిబిటర్ ఏం చేస్తుంది?

గుండెపోటు వచ్చిన వెంటనే 'ఎమ్‌ఈకే' ఇన్హిబిటర్ మందును ఇంజెక్షన్ రూపంలో బాధితులకు ఇవ్వగానే ఆరోగ్యకరమైన రీతిలో గుండెకు రక్తం సరఫరా జరగడం మొదలవుతుంది. దాంతో గుండెకండరం చచ్చుబడిపోదు. ఫలితంగా గుండెపోటు ప్రమాదం చాలావరకు తగ్గుతుంది.



### ఇదెలా జరుగుతుందంటే...

ఎమ్‌ఈకే ఇన్హిబిటర్స్ రక్తంలోకి ప్రవేశించగానే... రక్తనాళాల చుట్టూ అల్లుకుపోయి ఉండే 'పెరిసైట్స్' అనేమూలకణాలను 'రీ%--%ప్రోగ్రామింగ్' చేస్తాయి. దీని ఫలితంగా ఆరోగ్యకరమైన అనేక కొత్త రక్తనాళాలు పుట్టుకొస్తాయి. దాంతో రక్తంలో కొవ్వు పేరుకోవడంతో మూసుకుపోయిన రక్తనాళాలే కాకుండా... రక్తప్రవాహం సాఫీగా జరగడానికి అనేక కొత్త కొత్త, ప్రత్యామ్నాయ రక్తనాళాలు ఉంటాయి. వీటి నుంచి ఎలాంటి అంతరాయం లేకుండా గుండె కండరానికి రక్తం సరఫరా అవుతూ ఉంటుంది. అలా గుండెపోటు నివారితమవుతుంది.

# అబ్బాయిలూ.. 'ప్రెట్టీ ఈజ్ నాట్ ఎవ్రీథింగ్'



అందమైన పింక్ గులాబీతో పోలుస్తాం. 'అందాన్నే చూడకండి' అంటూ పింక్‌కి బ్లాక్‌ని జోడించి బ్లాక్‌పింక్ అని తమ బ్యాండ్‌కి పేరు పెట్టుకున్నారు. బ్లాక్‌పింక్ అని కాకుండా, పింక్‌బ్లాక్ అంటే మళ్లీ అది బ్లాక్‌కి పింక్ అందాన్ని అంటు కట్టినట్లు. అందుకే బ్లాక్‌ని ముందుకు తీసుకున్నారు. తెలివైన అమ్మాయిలే.'లవ్‌సిక్ గర్ల్స్' ఐదో ట్రాక్. అమ్మాయిల్ని ప్రేమ సతాయింపులు ఎంత జబ్బున పడేస్తాయో చూడండి. 'ప్రేమ మనల్ని వలపన్ని కిటికీలు లేని గదిలో బంధించింది. ప్రతిసారీ బాధిస్తోంది. గుండెలు పగిలి ఏడ్చేలా చేస్తోంది. చివరికి ఏడుపు కూడా రానంతగా మొద్దుబారుతున్నాం..'' అని పాడతారు. 'బెట్ యు వాన్నా', 'క్రేజీ ఓవర్ యు', 'లవ్ టు హేట్ మీ', 'యూ నెవర్ నో' మిగతా నాలుగు ట్రాక్స్. మనసును తాకండి. అందమే అంతా కాదు. అబ్బాయిలూ.. 'ప్రెట్టీ ఈజ్ నాట్ ఎవ్రీథింగ్'. ఆశల్ని తుంచేయకండి. నవ్వుల్ని ఆర్పేయకండి. అమ్మాయిల్ని.. జబ్బున పడేయకండి. కొత్త కొరియన్ 'పాప్'! గర్ల్స్ బ్యాండ్ పాడుతోంది. ప్రపంచం ఇష్టంగా వింటోంది. ''నీ కళ్ల ముందే కూలిపోతున్నా.. పాతాళంలోకి జారిపోతున్నా.. అయినా రెండు చేతులతో నా ఆశను పట్టుకుని పైకి ఎగబాకుతున్నా.''పాడుతున్నారు 'బ్లాక్‌పింక్' గర్ల్స్. ''నన్ను చూడు, నీకు ఏమనిపిస్తోంది?'' అని.. కొనసాగింపుగా అడుగుతున్నారు జెన్నీ, జిసూ, లిసా, రోజ్. ఎవరిని అడుగుతున్నారు! ఆడపిల్లకు ఆశలు కల్పించి పారిపోయే మగధీరుడొకడు ఉంటాడు కదా, అతడిని.కొరియన్ గర్ల్ పాప్ బ్యాండ్ 'బ్లాక్‌పింక్' కొత్త ఆల్బమ్ 'ది అల్బమ్' లోని ఎనిమిది పాటల్లో ఒకటైన 'హౌ యు లైక్ దట్' లోని కూలిన ఆశల గీతమిది. అక్టోబర్ 2న ఈ నలుగురమ్మాయిల బ్యాండ్ విడుదల చేసిన 'ది ఆల్బమ్' అక్టోబర్ 26 నాటికి ప్రపంచవ్యాప్తంగా 10 లక్షల 20 వేల కాపీలకు పైగా అమ్ముడై చరిత్ర సృష్టించింది. దక్షిణ కొరియా అంటే ఇంతవరకు ఆ ఏడుగురు అబ్బాయిల బి.టి.ఎస్. బాయ్ బ్యాండ్ మాత్రమే. వారే పాప్ హీరోలు, వారే పాప్ కింగులు. ఇప్పుడీ గర్ల్ బ్యాండ్ 'బ్లాక్‌పింక్' ధాటికి ఆ ఏడుగురు 2013 నుంచీ నిర్మించుకుంటూ వస్తున్న 'పాప్' లోక దుర్భేద్య మహా సామ్రాజ్యం బీటలు వారబోతున్న దృశ్యం లీలగా ఆవిష్కృతం కాబోతున్నట్లే ఉంది. బ్లాక్‌పింక్ వరుసగా మూడో వారం 'బిల్‌బోర్డ్ 200' లిస్టులో తొలి పదిస్థానాలలో ఉంటూ వస్తోంది! ఆల్బమ్'లోని రెండో ట్రాక్ 'ది ఐస్ క్రీమ్'! 'దాహంగా ఉన్నట్లున్నావు.. కొంచెం దగ్గరకు రా..' అని కోన్‌ల లా మూతిని తెరిచి మూడు నిముషాల మూడు సెకన్లలో



అబ్బాయిల్ని ఫ్రీజ్ చేసేసే బ్లాక్‌పింక్ గర్ల్స్.. మూడో ట్రాక్ 'ప్రెట్టీ శావేజ్'లో 'బాయ్స్.. మేం వైలెంట్‌గానే ఉంటాం. తట్టుకోగలిగితే ఉండండి' అని కొంచెం రూడ్‌గానే చెబుతారు. 'రూడ్ కాదు, అందరికన్నా రూడ్' అని ఇప్పటికే, ఈ నాలుగేళ్లలో ఈ నలుగురు పిల్లలకు పేరొచ్చేసింది! 2016లో ప్రారంభించారు బ్లాక్‌పింక్ పాప్ బ్యాండ్‌ని. ఈ ఎనిమిది ట్రాక్‌లకు ముందు ఐదు సింగిల్స్ ఉన్నాయి. అసలు వాటితోనే వాళ్లేమిటో చూపించారు.ఆ ఎనర్జీని తట్టుకోవాలంటే మళ్లీ వాళ్ల దగ్గరికే వెళ్లాలి 'ది ఐస్ క్రీమ్' కోసం! మొత్తం 174 సౌత్ కొరియన్ గర్ల్ గ్రూప్స్ ఉన్నాయి. వాటిల్లో పది లక్షల ఆల్బమ్ కాపీలు అమ్ముడై రికార్డు నెలకొల్పిన తొలి బ్యాండ్ 'బ్లాక్‌పింక్'! ఏమిటి బ్లాక్‌పింక్ అంటే?! ఈ అమ్మాయిలు కల్పించిన అర్థం.. 'అందమే అంతా కాదు' అని! అమ్మాయిల్ని 'ఎక్కడికెళదామో చెప్పు, అన్నీ సర్దుకుని నేనే నీ దగ్గరకు వచ్చేస్తాను..' (బెట్ యు వాన్నా), 'నువ్వంటే నాకు పిచ్చి. నీ మనసులోనూ నేను ఉన్నానని తెలుసు. అయినా కానీ నువ్వు గీసుకున్న గీతను దాటి రానులే' (క్రేజీ ఓవర్ యు), 'నెగిటివ్ డేస్, నెగిటివ్ నైట్స్.బేబీ యు ఆర్ వేస్టింగ్ ఆల్ యువర్ టైమ్' (లవ్ టు హేట్ మీ), 'నేను ప్రకాశవంతంగా నవ్వుదామని ప్రయత్నించిన రోజు.. చీకటి మరింతగా గాఢమైన నన్ను మింగేయాలని చూస్తుంటుంది ఎందుకనో..' (యూ నెవర్ నో).. అని జెన్నీ, జిసూ, లిసా, రోజ్.. అమ్మాయిలు ఎంతగా ప్రేమిస్తారో, ఆ ప్రేమ వల్ల అంతగా హర్ట్ అవుతూ ఉంటారని 'ది అల్బమ్' ట్రాకులలో పాడతారు. 'ప్రెట్టీ ఈజ్ నాట్ ఎవ్రీథింగ్' అని చెబుతారు. అందుకే 'బ్లాక్‌పింక్' ఇంతగా హిట్ అయినట్లుంది

# మొలకలు తింటే ఇమ్యునిటీ తొందరగా పెరుగుతుంది

## - కంటి చూపు సమస్యలకూ మంచిదే




రాత్రి నానబెట్టి తెల్లారాక మూట కట్టి ఉంచాలి. రెండో రోజు తెరిచి చూస్తే మొలకలు వస్తాయి. వీటినిద్దున్నే పెసలు, శెనగలు వంటి మొలకెత్తిన గింజలు తినడం వల్ల చాలా ఉపయోగాలున్నాయి. మొలకెత్తిన గింజల్లో ప్రొటీన్, మెగ్నీషియం, ఫాస్ఫరస్, మాంగనీస్, ఫోలేట్, విటమిన్-సి, విటమిన్- కె సరిపడినన్ని ఉంటాయి. మన బాడీకి చాలా అవసరం అయిన యాంటీ ఆక్సిడెంట్లు, అమైనో యాసిడ్స్ ఉంటాయి.పొద్దున్నే తినడం వల్ల ఎక్కువ ఆకలి వేయదు. దీంతో మధ్యాహ్నం భోజనం తక్కువగా తింటాం. బరువు తగ్గాలనుకున్నవాళ్లకి ఈ మొలకల డైట్ బాగా ఉపయోగ పడుతుంది. డైజేషన్ సమస్యలున్నవాళ్లకిమొలకలు మెడిసిన్‌లా పనిచేస్తాయి. ఇందులో ఇనుము, క్యాల్షియం, జింక్ వంటివి పుష్కలంగా ఉంటాయి. వీటిలో ఉండే ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్లు రక్తనాళాల్లో చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయి. డయాబెటిస్ తో బాధపడుతున్న వాళ్లకి మంచి ఫుడ్. మొలకలు రెగ్యులర్ గా తినటం వల్ల మెదడుకు బ్లడ్ సర్క్యులేషన్ సరిగా ఉంటుంది. డిప్రెషన్ లో ఉన్న వాళ్లు మొలకలను రెగ్యులర్ ఫుడ్ మెనులో చేర్చుకుంటే మంచిది.మొలకల్లో ఇమ్యూనిటీ పవర్ ని పెంచే గుణాలున్నాయి, మొలకల్లోని విటమిన్ సి తెల్ల రక్తకణాలను యాక్టివ్ గా చేస్తుంది.విటమిన్ ఎ కంటిచూపును బాగుచేస్తుంది.కంటి సమస్యలకు మొలకలు తింటే దివ్య ఔషధంలా ఉపయోగపడుతుంది.పచ్చిగా తింటే గ్యాస్ ట్రబుల్ వస్తుందని.. తేన్పులు వస్తున్నాయనుకునే వారు మొలకలను ఉడకబెట్టుకుని కొద్ది కొద్దిగా తినడం బెటర్.ఒక్క మాటలో చెప్పాలంటే మటన్..చేపలు తిన్నంత బలం వస్తుంది.

# మీకు తగ్గ బైకేనా?




అందరికీ బండి అవసరమే! కానీ కొనేటప్పుడు కొన్ని విషయాలు పరిగణనలోకి తీసుకోవాలి. కమ్యూటర్ బైక్‌తో లాంగ్‌టూర్‌కి వెళ్లాలంటే కుదురుతుందా? ఆఫ్‌రోడ్డు కోసమే తయారైన వాటిని తారురోడ్డుపై చక్కర్లు కొట్టిస్తే లాభమేంటి? అందుకే.. టూవీలర్ కొనేముందే ఇవి గమనించాలి.

**ఏ రకం?:** కమ్యూటర్లు, క్రూజర్లు, స్పోర్ట్ బైక్‌లు, టూరర్‌లు, స్ట్రీట్ బైక్‌లంటూ విపణిలో రకరకాలైనవి అందుబాటులో ఉన్నాయి. బండి కొనేముందే వాటి పనితీరు ఎలా ఉంటుందో తెలుసుకోవాలి. ఎవరికి ఏవి నప్పుతాయో సమాచారం సేకరించాలి.

**వాడుకునే సమయం:** కొందరు రోజులో ఎక్కువదూరం ప్రయాణిస్తారు. ఇంకొందరు వారానికోసారైనా బండి బయటికి తీయరు. ఇలాంటప్పుడు వాడే సమయానికి అనుగుణంగా ఎంపిక ఉండాలి. అత్యధిక దూరం ప్రయాణించేవారు ఎక్కువ మైలేజీ ఇచ్చే బండికి ఓటేయాలి. తక్కువ తిరిగేవారు మంచి ఫీచర్లు, సౌకర్యాలు చూడాలి. నిర్వహణ ఖర్చులూ లెక్కేయాలి.లి ఇంజిన్ ఏది?: 100సీసీ నుంచి 500సీసీ ద్విచక్రవాహనాలు అందుబాటులో ఉన్నాయి. మంచి పికప్ కావాలంటే ఎక్కువ సీసీవి ఎంచుకోవాలి. మైలేజీ ముఖ్యం అనుకుంటే తక్కువ వాటితో వెళ్లిపోవచ్చు. **శరీరానికి తగ్గట్టు:** ఆరడుగుల ఆజానుబాహుడు వంద సీసీ కమ్యూటర్ బైక్ మీద కూర్చుంటే బాగుండదు. బక్కపల్చని కుర్రాడు భారీ టూవీలర్ నడిపితే నప్పదు. సౌకర్యవంతంగానూ ఉండవు. బండి కొనేటప్పుడు పర్సనాలిటీకి తగ్గవి ఎంచుకోవడం ముఖ్యం. **కొత్తదా, పాతదా?:** ద్విచక్రవాహనం కొనడం ఎవరికైనా మరపురాని విషయమే. కొత్తది కొనాలా? పాతది తీసుకోవాలా? అనేదే మొదటి సందేహం. బ్రాండ్ న్యూ అయితే రైడింగ్ సాఫీగా సాగిపోతుంది. చాలా ప్లస్‌పాయింట్లు ఉంటాయి. ధర కూడా ఎక్కువే. భరించగలిగే స్తోమత లేకపోతే మంచి కండిషన్‌లో ఉన్న పాతది ఎంపిక చేసుకోవాలి.లి సర్వీస్ సంగతి: కొన్ని బ్రాండ్లు స్టైలిష్‌గా ఉంటాయి. రైడింగ్ బాగుంటుంది. సర్వీసింగ్ సెంటర్లు తక్కువ. విడిభాగాలు మార్కెట్లో అంత తేలిగ్గా దొరకవు. వీటినీ పరిగణనలోకి తీసుకోవాలి.

# ఇవి తింటున్నారా? అయితే మీ లివర్ జాగ్రత్త!




'తినేది మీరు.. తాగేది మీరు'.. 'అంత్య నిష్ఠూరం కంటే ఆది నిష్ఠూరం మేలు' ఇవి సామెతలు మాత్రమే కాదు.. అక్షర సత్యాలు. సరైన ఆహార నియమాలు పాటించకపోతే తర్వాత చాలా బాధ పడాల్సి ఉంటుంది. ఫ్యాటీ లివర్ వంటి అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. కాలేయంలో కొవ్వు శాతం పెరిగిపోవడాన్ని ఫ్యాటీ లివర్ అంటారు. ఫలితంగా కాలేయం పనితీరు మందగిస్తుంది. కొన్ని ఆహార పదార్థాలకు దూరంగా ఉంటే దీనిని నియంత్రించవచ్చు.



**మద్యం :** ఫ్యాటీ లివర్, కాలేయ సంబంధిత వ్యాధులకు ప్రధాన కారణం మద్యం సేవించడం. ఎక్కువ మోతాదులో మద్యం తీసుకోవడం వల్ల కాలేయంలో కొవ్వు పేరుకుపోతుంది. ఇది తీవ్రమైన దుష్పరిణామాలకు దారితీస్తుంది. మితంగా మద్యం సేవించడం మంచిదేనని కొందరు చెప్పినా, దానికి



దూరంగా ఉండటమే ఉత్తమం.

**తీపి పదార్థాలు :** చక్కెరతో తయారు చేసిన పిండి పదార్థాలను ఎక్కువగా తింటే ఊబకాయం వస్తుంది. అలాగే రక్తంలో చక్కెర శాతం ఎక్కువైతే శరీరం, కాలేయంలో కొవ్వు శాతం పెరిగిపోతుంది. భయంకరమైన డయాబెటిస్ బారిన పడతారు. మీ తీపి కోరికలను పండ్ల రూపంలో ఆస్వాదించండి. చక్కెరతో



తయారు చేసే పదార్థాలకు వీలైనంత దూరంగా ఉండండి.

**వేయించిన పదార్థాలు :** మసాలాలతో వేయించిన ఆహారంలో కొవ్వు, కేలరీలు అధికంగా ఉంటాయి.



వీటిని ఎక్కువగా తీసుకుంటే శరీరంలో కొవ్వు పెరిగిపోతుంది. వీటికి ప్రత్యామ్నాయంగా కాల్చిన, ఉడకబెట్టిన ఆహారాన్ని తీసుకోవడం మంచిది.

**ఉప్పు :** ఉప్పును ఎక్కువగా వినియోగిస్తే రక్తపోటు పెరగడంతో పాటు, కాలేయం పనితీరు దెబ్బతింటుంది. రోజుకు 1500 మిల్లీ గ్రాములకు మించి ఉప్పు తీసుకోవడంతో వృద్ధులకు రక్తపోటు, కాలేయం, గుండె సంబంధిత సమస్యలు



ఉత్పన్నమవుతున్నాయి. మొదట్లో ఉప్పును తక్కువగా వాడటం ఇబ్బందికరంగా ఉన్నా.. తరువాత అలవాటైపోతుంది.

**పాలిష్ బియ్యం :** నాణ్యంగా కనపడటానికి చాలామంది వ్యాపారులు ముడి బియ్యాన్ని అనేక సార్లు పాలిష్ చేస్తారు. దీంతో బియ్యంపైన ఉండే ఫైబర్ పోతుంది. ఇటువంటి బియ్యంతో తయారు చేసిన ఆహారాన్ని తీసుకోవడం మంచిది కాదు. ఇది జీర్ణమైనప్పుడు రక్తంలో చక్కెర లవణాలు అమాంతం పెరిగిపోతాయి.

**సోడా, పళ్ల రసాలు :** సోడా, పళ్ల రసాలలో శుద్ధి



చేసిన చక్కెర, ఫ్రక్టోజ్ ఉండవు. ఇవి కాలేయ సంబంధిత వ్యాధులకు కారణమవుతాయి. దీనికి



ప్రత్యామ్నాయంగా కూరగాయలు, పండ్లను తీసుకోవడం మంచిది. అలాగే వంద శాతం పండ్లు, స్వచ్ఛమైన నీటితో తయారు చేసిన రసాలను తీసుకోవచ్చు. నిమ్మరసం ఆరోగ్యానికి మంచిది.

**ఫాస్ట్ ఫుడ్ :** వీటిని త్వరగా తయారు చేసుకోవచ్చు. మరింత రుచిగా కూడా ఉంటాయి. అయినప్పటికీ వీటి కారణంగా శరీరంలో కేలరీలు, కొవ్వు శాతం పెరిగిపోతుంది. గుండె, కాలేయ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంది.

# రాజ్మా రైస్



**కావాల్సిన పదార్థాలు :** రాజ్మా గింజలు : ఒక కప్పు, బియ్యం : మూడు కప్పులు, తరిగిన క్యాబేజీ, క్యాప్సికమ్ : ఒక్కో కప్పు చొప్పున, పచ్చి మిర్చి : ఆరు, జీలకర్ర : అర టీ స్పూన్,ఆవాలు : పావు టీ స్పూన్, తరిగిన కొత్తిమీర : అర కప్పు, కరివేపాకు : రెండు రెమ్మలు, నిమ్మరసం : ఒక టీ స్పూన్, నూనె : రెండు టేబుల్ స్పూన్లపసుపు : చిటికెడు, అజినోమోటో : చిటికెడుఉప్పు : తగినంత తయారు చేసే విధానం: రాజ్మా గింజలను ఒకరోజు ముందుగానే నానబెట్టుకోవాలి. మరుసటి రోజు ఆ గింజలను శుభ్రంగా కడిగి కుక్కర్లో నీళు ,, కొద్దిగా ఉప్పు వేసి ఉడికించుకోవాలి. బియ్యాన్ని కూడా పావుగంట సేపు నానబెట్టుకొని, కొద్దిగా ఉప్పువేసి అన్నం వండుకోవాలి. బియ్యం ఉడుకుతుండగానే పావు టీస్పూన్ నూనె వేస్తే, అన్నం పొడిగా వస్తుంది. ఆ తర్వాత ఒక మందపాటి మూకుడు తీసుకొని, నూనెపోసి వేడి చేసుకోవాలి. అందులో తరిగిన మిర్చి, జీలకర్ర, ఆవాలు, పసుపు, కరివేపాకు, తరిగిన క్యాబేజీ, క్యాప్సికమ్, అజినోమోటో వేసుకొని కాసేపు వేయించాలి. ఆ తర్వాత ఉడకబెట్టిన రాజ్మా గింజలు, కాస్తంత ఉప్పువేసి బాగా కలపాలి. మూకుడుపై మూతపెట్టి, సన్నని మంటమీద నాలుగైదు నిమిషాలపాటు ఉడకనివ్వాలి. ఆ తర్వాత ఉడికించి పెట్టుకున్న అన్నం అందులో వేసి, బాగా కలుపుకోవాలి. చివరగా నిమ్మరసం, కొత్తిమీర వేసి మరోసారి కలుపుకొని దించేయాలి. అంతే, నోరూరించే రాజ్మా రైస్ రెడీ!

# పిల్లల్లో రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారాలివే..!



హైదరాబాద్ : చిన్నారులకు సహజంగానే రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. అందుకనే వారికి త్వరగా వ్యాధులు వస్తాయి. ముఖ్యంగా ఈ సీజన్‌లో దగ్గు, జలుబు, జ్వరం వస్తుంటాయి. అయితే మన ఇంట్లో ఉండే సహజ సిద్ధమైన పదార్థాలను వారికి రోజూ తినిపిస్తే చాలు.. దాంతో వారి రోగ నిరోధక శక్తి పెరిగి వ్యాధులు రాకుండా ఉంటాయి. మరి ఆ పదార్థాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందామా..!

**1. పెరుగు :** చిన్నారులకు నిత్యం పెరుగును కచ్చితంగా తినిపించాలి. దీంతో వారి శరీరంలో ఉండే చెడు బాక్టీరియా నశిస్తుంది. జీర్ణక్రియ సాఫీగా జరుగుతుంది. పెరుగులో ఉండే కాల్షియం పిల్లల ఎముకలను దృఢంగా చేస్తుంది.

**2. నిమ్మజాతి పండ్లు :** నిమ్మజాతికి చెందిన నారింజ, బత్తాయి తదితర పండ్లను చిన్నారులకు ఇవ్వడం వల్ల వాటిలో ఉండే విటమిన్ సి పిల్లల్లో రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దగ్గు, జలుబు, జ్వరం వంటి శ్వాసకోశ వ్యాధులను రాకుండా చూస్తుంది.

**3. నట్స్ :** పిల్లలకు రోజూ జీడిపప్పు, బాదం, పిస్తాపప్పు తదితర నట్స్‌ను తినిపించడం వల్ల వాటిలో ఉండే పోషకాలు వారిలో రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. అలాగే పిల్లలు బలంగా తయారవుతారు. వారికి సంపూర్ణ పోషణ లభిస్తుంది. అనారోగ్యాలు రాకుండా ఉంటాయి.

**4. క్యారెట్లు :** పిల్లలకు విటమిన్ ఎ, జింక్ సమృద్ధిగా లభించాలంటే వారికి నిత్యం క్యారెట్లను తినిపించాలి. వీటితో కంటి చూపు మెరుగు పడుతుంది. శరీర రోగ నిరోధక శక్తి పెరిగి ఇన్‌ఫెక్షన్లు రాకుండా ఉంటాయి.

ప్రజాప్రశ్న
హైదరాబాద్, సోమవారం 16, సెప్టెంబర్ 2024

## కొత్త ప్రాజెక్ట్ అనౌన్స్ చేసిన కార్తీ..

# దర్శకుడు ఎవరంటే.?

తమిళ స్టార్ నటుడు కార్తీ మరో కొత్త ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేశాడు. ఇప్పటికే సత్యం సుందరం, సర్దార్, వా వాతియర్ సినిమాలతో బిజీగా ఉన్న కార్తీ మరో కొత్త ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేశాడు. తానక్కరన్ సినిమా ఫేం దర్శకుడు తమిళ్ ఈ సినిమాకు దర్శకత్వం వహించబోతున్నాడు. పీరియాడికల్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుండగా.. ఈ సినిమాను డ్రీమ్ వారియర్ పిక్చర్స్ బ్యానర్‌పై ప్రకాష్‌బాబు, ప్రభు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అయితే ఈ బ్యానర్‌లో ఇప్పటికే కార్తీ ధీరన్ అధిగారమ్ ఒండ్రు(ఖాకీ) సినిమాతో పాటు సుల్తాన్, కాష్మోరా, జపాన్ సినిమాలను చేశాడు.
మళ్లీ ఈ బ్యానర్‌లో కార్తీ సినిమా రానుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. కార్తీ29 అంటూ ఈ ప్రాజెక్ట్ రానుండగా.. ఈ మూవీకి సంబంధించిన మోషన్ పోస్టర్‌ను మేకర్స్ పంచుకున్నారు. ఈ పోస్టర్‌లో ఒక భారీ ఓడ సముద్రంలో వెళుతున్నట్లుగా ఉంది. పీరియాడికల్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రానుంది.






## ఒక్కటైన మేఘా ఆకాశ్-సాయి విష్ణు..

# వెడ్డింగ్ ఫొటోలు వైరల్

టాలీవుడ్ భామ మేఘా ఆకాశ్ ) ఆగస్టులో తన ప్రియుడు సాయి విష్ణు తో నిశ్చితార్థం పూర్తి చేసుకున్న సంగతి తెలిసిందే. వెడ్డింగ్ గురించి ఎదురుచూస్తున్న అభిమానుల కోసం ఆసక్తికర వార్తను అందరితో పంచుకుంది మేఘా ఆకాశ్. సాయి విష్ణు- మేఘా ఆకాశ్ వివాహ బంధంతో ఒక్కటయ్యారు.సంప్రదాయబద్ధంగా ఈ ఇద్దరి వెడ్డింగ్ ఇవాళ చెన్నైలో జరిగింది. ఈ వేడుకకు కుటుంబసభ్యులు, సన్నిహితులు, పలువురు ఇండస్ట్రీ ప్రముఖులు హాజరై వధూవరులిద్దరినీ ఆశీర్వదించారు. సాయి విష్ణు పాపులర్ తమిళ పొలిటిషన్ తిరునవుకరసు కుమారుడు సాయి విష్ణు. ఈవెంట్‌కు ఎంకే స్టాలిన్, ఉదయనిధి, దురై మురుగన్‌తోపాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఆరేండ్లుగా ప్రేమలో ఉన్న మేఘా ఆకాశ్-సాయి విష్ణు ఫైనల్‌గా ఓ ఇంటివారు అయి కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్న నేపథ్యంలో నూతన దంపతులకు అభిమానులు, నెటిజన్లు సోషల్‌మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. మేఘా ఆకాశ్ ప్రస్తుతం వికటకవి, సహకుటుంబం సినిమాల్లో నటిస్తోంది. మరి వివాహం తర్వాత ప్రొఫెషనల్ లైఫ్‌ను కొనసాగిస్తుందా..? లేదా.,? అంటూ తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు.



## 'మత్తు వదలరా 2' సినిమాపై ప్రశంసలు కురిపించిన మహేశ్ బాబు



టాలీవుడ్ యువ నటులు శ్రీ సింహా, కమెడియన్ సత్య ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'మత్తు వదలరా 2'. బ్లాక్ బస్టర్ మూవీ 'మత్తు వదలరా'కు సీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రానికి రితేశ్ రానా దర్శకత్వం వహించాడు. జాతి రత్నాలు ఫేం ఫరియా అబ్దుల్లా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించింది. సెప్టెంబర్ 13న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా చూసిన దిగ్గజ దర్శకుడు రాజమౌళితో పాటు, మెగాస్టార్ చిరంజీవి కూడా మూవీపై ప్రశంసలు కురిపించారు. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా చూసిన సూపర్ స్టార్ మహేశ్ బాబు మూవీపై ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. 'మత్తు వదలరా 2' సినిమా చూశాను. ఇది ఒక ఫన్ ఎంటర్‌టైనర్. చాలారోజులకు ఒక సినిమా మొత్తం ఎంజాయ్ చేస్తూ చూశాను. హీరో శ్రీ సింహతో పాటు మిగతా నటీనటులంతా అద్భుతంగా నటించారు. వెన్నెల కిశోర్ నువ్వు స్క్రీన్ మీద కనిపించినంత సేపు నా కూతురు నవ్వు ఆపుకోలేకపోయింది. సత్య నువ్వు తెరపై కనిపించినప్పుడల్లా మేమంతా నవ్వకుండా ఉండలేకపోయాం. అద్భుతంగా నటించారు. టీమ్ మొత్తానికి అభినందనలు అంటూ మహేశ్ రాసుకోచ్చాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. బాబూమోహన్ (శ్రీసింహా), యేసు (సత్య).. ఇద్దరికీ డెలివరీ ఏజెంట్స్ ఉద్యోగాలు ఊడటంతో రోడ్డుమీద పడతారు. ఎన్నో అష్టకష్టాలకోర్చి మొత్తానికి హై ఎమర్జెన్సీ టీమ్‌లో స్పెషల్ ఏజెంట్స్‌గా ఉద్యోగాలు సంపాదిస్తారు. కిడ్నాపుల్ని ఛేదించడం, నిందితుల్ని పట్టుకోవడం వీళ్ల పని. ఆ పనిలో ఇద్దరూ పూర్తిగా ఆరితేరిపోతారు. జీతం డబ్బులతో బతకడం కష్టమై, అప్పుడప్పుడు చేతివాటం ప్రదర్శిస్తూ.. కొద్ది మొత్తంలో డబ్బుని కూడా తస్కరిస్తూ.. ఎవరికీ అనుమానం రాకుండా జాగ్రత్త పడుతుంటారు. కొన్ని రోజులకు వాళ్లు చేస్తున్న పనిపై వాళ్లకే చిరాకేస్తుంది. 'ఈ అరాకొరా ఆదాయంతో ఎన్నాళ్లు బతకడం.. కొడితే ఏనుగు కుంభస్థలాన్నే కొట్టాలి' అని నిశ్చయించుకున్నారు. సరైన సమయంలో రెండుకోట్ల లావాదేవీలతో ముడిపడిన ఓ కిడ్నాప్ కేసు వీళ్ల దగ్గరకి వస్తుంది. ఆ కేసును అడ్డం పెట్టుకొని ఎలాగైనా ఆ రెండు కోట్లు కొట్టేయాలనే ప్లాన్‌తో రంగంలోకి దిగుతారు. అయితే.. ఆ కిడ్నాప్‌కి గురైన యువతి అనూహ్యంగా వీళ్ల కారులోనే శవమై కనిపిస్తుంది. ఈ దారుణం చేసిందే వీళ్లే అని రుజువు చేసేలా ఓ వీడియో కూడా బయటపడుతుంది. ఇంతకీ ఆ హత్య చేసింది ఎవరు? అసలు ఆ చనిపోయిన అమ్మాయి ఎవరు? ఈ కేసు నుంచి ఇద్దరూ ఎలా బయపడ్డారు? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ.



## ఓనం వేడుకల్లో

# సెలబ్రిటీలు..

కేరళ ప్రజలు నేడు ఓనం పండుగను జరుపుకుంటున్న విషయం తెలిసిందే. మలయాళీ క్యాలెండర్‌లోని మొదటి నెలయిన చింగం మాసంలో ఓనమ్ పండుగా వస్తుంది. కేరళ సంస్కృతి సంప్రదాయాలకు, సొంత గ్రామాలపై మమకారానికి, వ్యవసాయనికి ముడిపడిన పండుగే ఓనమ్. అయితే ఓనం పండుగ సందర్భంగా పలువురు సెలబ్రిటీలు కూడా ఓనం పండుగను జరుపుకుంటున్నారు. ఈ మేరకు సోషల్ మీడియా ద్వారా ఫొటోలు పంచుకుంటూ అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఆ ఫొటోలపై మీరూ ఓ లుక్కేయండి.








## శర్వానంద్, అంజలి జర్నీ రీరిలీజ్‌కు రెడీ.. డేట్ ఎప్పుడంటే..?




తెలుగు, తమిళ ప్రేక్షకులకు పెద్దగా పరిచయం అక్కర్లేని యాక్టర్లు శర్వానంద్, అంజలి, జై, అనన్య. ఈ టాలెంటెడ్ యాక్టర్ల కాంబోలో తెరకెక్కిన తమిళ చిత్రం ఎంగేయుమ్ ఎప్పోదుమ్. ఎం శరవణన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం తెలుగులో జర్నీ టైటిల్‌తో విడుదలైంది. బస్ ప్రయాణం నేపథ్యంలో సాగే కథతో ప్రేమ, ఎమోషన్స్ నేపథ్యంలో సాగే ఈ చిత్రం తెలుగు, తమిళ భాషల్లో సూపర్ హిట్ టాక్ సొంతం చేసుకుంది. 2011లో విడుదలైన ఈ చిత్రం మళ్లీ 13 ఏండ్ల తర్వాత రీరిలీజ్ సినిమాల జాబితాలో చేరిపోయింది. జర్నీ చిత్రాన్ని ఈ నెల 21న విడుదల చేస్తున్నట్టు ప్రకటిస్తూ కొత్త పోస్టర్ విడుదల చేశారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే హైదరాబాద్‌తోపాటు పలు ప్రధాన పట్టణాల్లో అడ్వాన్స్ బుకింగ్స్ కూడా షురూ అయినట్టు సమాచారం. జర్నీ 4%ఖ% వెర్షన్ అందుబాటులోకి వస్తున్న నేపథ్యంలో మూవీ లవర్స్ రెడీగా ఉండండి మరి.

# అందుబాటులోకి మరో ఆరు వందే భారత్ రైళ్లు

అనుకూలించకపోవటంతో ప్రధానమంత్రి మోదీ వర్చువల్‌గా ఆరు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రారంభించారు. భాగల్పూర్- హౌరా, రూర్కెలా - హౌరా, గయా - హౌరా, టాటానగర్ - పాట్నా, బ్రహ్మపూర్ - టాటానగర్, డియోఘర్-వారణాసి మార్గాల్లో ఈ ఆరు వందే భారత్ రైళ్లు నడవనున్నాయి. మరోవైపు ఈ ఆరు వందే భారత్ రైళ్లు అందుబాటులోకి రావటంతో ఝూర?ండ్‌లోని ఢియోఘర్‌లో ఉన్న బైద్యనాథ్ ధామ్, వారణాసిలోని కాశీ విశ్వనాథ ఆలయం, కలకత్తాలోని బేలూరు మఠం, కాళీఘాట్ వంటి దర్శనీయ ప్రాంతాలకు సులువుగా ప్రయాణించవచ్చు. ఈ విషయాన్ని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఇక ఈ వందే భారత్ రైళ్లు గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయి. మరోవైపు తెలుగు రాష్ట్రాల్లోనూ మరో రెండు వందే భారత్ రైళ్లను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేడు ప్రారంభించనున్నారు. సికింద్రాబాద్ - నాగ్‌పూర్, విశాఖపట్నం- దుర్గ్ మధ్య వందే భారత్ రైళ్లను ప్రధాని నేడు ప్రారంభిస్తారు. మరోవైపు దేశంలోనే తొలి వందే మెట్రోను కూడా ప్రధానమంత్రి మోదీ నేడు ప్రారంభిస్తారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా జరిగే కార్యక్రమంలో అహ్మదాబాద్- భుజ్ మధ్య వందే మెట్రో రైలును ప్రధాని రేపు ప్రారంభిస్తారు.

వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు గంటకు 150 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తే వందే మెట్రో గరిష్టంగా గంటకు 130 కి.మీ వేగంతో వెళ్తుంది. ఇక వందే మెట్రో పూర్తిగా అన్ రిజర్వ్‌డ్. వందే మెట్రోలో 16 కోచ్‌లు ఉంటాయి. 1150 మంది కూర్చుని, సుమారుగా 2 వేల మంది ప్రయాణికులు నిలబడి ఒకేసారి ప్రయాణించవచ్చు. తక్కువ దూరం ఉన్న పట్టణాల మధ్య ఈ వందే మెట్రోలను తేవాలని రైల్వే శాఖ భావిస్తోంది.

# పార్టీని మరింత బలోపేతం చేస్తా

అమరవీరుల స్థూపానికి మహేశ్ కుమార్ గౌడ్ నివాళులర్పించారు. గన్‌పార్క్ అమరవీరుల స్థూపం వద్ద మహేశ్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు నివాళులు అర్పించారు. గన్‌పార్క్ నుంచి భారీ ఎత్తున ర్యాలీగా గాంధీ భవన్‌కు బయలుదేరారు. పెద్ద ఎత్తున వాహనాలు, గుర్రపు బగ్గీలు, ఒంటెలు, ఆదివాసీల నృత్యాలు, బోనాలు, శివ సత్తుల ప్రదర్శనలతో భారీ ర్యాలీ జరిగింది. అలాగే, మహేశ్ కుమార్ గౌడ్ నివాసంలో ఆయనకు టీటీడీ వేదపండితుల ఆశీర్వచనాలు ఇచ్చారు. మహేశ్ కుమార్ గౌడ్ తెలంగాణ కాంగ్రెస్ 4వ పీసీసీ అధ్యక్షుడు. కాగా, గాంధీ భవన్‌లో జరిగిన సభలో సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ తెలంగాణ ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ, ఏఐసీసీ సెక్రటరీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తానని చెప్పారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా తన వంతు ప్రయత్నాలు చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మొత్తం 350 మందికి ఆహ్వానం అందగా వారిలో చాలా మంది పాల్గొన్నారు.

# కాదంబరి జత్వానీ కేసులో ముగ్గురు ఐపీఎస్ అధికారులపై వేటు

వైసీపీ నేత విద్యాసాగర్‌తో పాటు ఐపీఎస్ అధికారులు సీతారామాంజనేయులు, కాంతిరాణా, విశాల్ గున్నిలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఏకంగా ఐపీఎస్ అధికారులపైనే తీవ్రస్థాయిలో ఆరోపణలు రావడంతో డీజీపీ ద్వారకా తిరుమలరావు దీనిపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశించారు.

ఆయన ఆదేశాలతో విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు ఇబ్రహీంపట్నం స్టేషన్‌లో కాదంబరీ జత్వానీ, ఆమె కుటుంబ సభ్యులపై నమోదైన కేసు ఫైళ్లను పరిశీలించారు. కేసు నమోదు, దర్యాప్తులో అనేక లోపాలున్నట్లు గుర్తించారు. దీనిపై నివేదికను డీజీపీకి సమర్పించారు. ఈ క్రమంలో ముగ్గురు ఐపీఎస్‌లపైనా తాజాగా వేటు పడింది.

**- నటి ఏం చెప్పారంటే.?**

వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్‌తో పోలీసులే తప్పుడు ఫిర్యాదు ఇప్పించారని ముంబై నటి కాదంబరీ జత్వానీ పోలీసులకు తెలిపారు. అప్పటికప్పుడు కేసు నమోదు చేసి తనతో పాటు తన తల్లిదండ్రులను కూడా ముంబైలో అరెస్ట్ చేశారన్నారు. దీని వెనుక కుట్ర కోణం ఉందని అన్నారు. దీనిపై విచారించి న్యాయం చేయాలని కోరారు. అంతకు ముందు సోషల్ మీడియాలో ఆమె ఓ వీడియో విడుదల చేశారు.

# చంద్రబాబుపై పెరుగుతున్న ఒత్తిడి

ఈ ప్రక్రియను అడ్డుకోవాలని ఏపీ సీఎం చంద్రబాబుకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ లేఖ రాశారు. ప్రైవేటీకరణను ఆపేందుకు కేంద్రంపై ఒత్తిడి పెంచాలని కోరారు. వైజాగ్ స్టీల్ ఫ్యాక్టరీని ఉద్దేశపూర్వకంగానే నష్టాల్లోకి నెట్టి. అమ్మేసేందుకు కుట్రలు పన్నుతున్నారని తెలిపారు. ఇప్పటికే వైజాగ్ స్టీల్‌లో రెండు ప్లాంట్లను మూసివేశారని, మూడో ప్లాంట్ కూడా ఆపేందుకు చూస్తున్నారని రామకృష్ణ తెలిపారు. లక్షల కోట్ల విలువైన విశాఖ ఉక్కు ఆస్తులను కారు చౌకగా కట్టబెట్టేందుకు కేంద్రం పావులు కదుపుతోందని అన్నారు.

**- తాజా నిర్ణయాలతో**

వైజాగ్ స్టీల్‌కు ఐరన్ ఓర్ గనులు కేటాయించాలని కేంద్రాన్ని కోరాలని విజ్ఞప్తి చేశారు. కాగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ యత్నాలను కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిల పక్ష ట్రేడ్ యూనియనలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు కొనసాగుతున్నాయి. రూ.9 వేల కోట్ల పెట్టుబడికి 58 వేల కోట్ల డివిడెండ్ చెల్లించిన విశాఖ ఉక్కు పరిశ్రమను దొడ్డిదారిన ప్రైవేటీకరణ చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని విమర్శించారు. ఇందులో భాగంగానే బ్లాస్ట్ ఫర్నేస్ రెండింటిని ఉద్దేశపూర్వకంగా మూసివేశారని, 75 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం నుంచి 30 లక్షల టన్నులకు స్టీల్ ఉత్పత్తి పడిపో నుందని ఉద్యోగ సంఘాలు ఆందోళన చేస్తున్నాయి.

**- చంద్రబాబు పై ఒత్తిడి**

దీంతో అనివార్యంగా నష్టాల్లోకి విశాఖ ఉక్కును నెట్టాలని బీజేపీ మోదీ ప్రభుత్వం భావిస్తోందని, రాష్ట్ర పార్లమెంట్ సభ్యులు బలంపై ఆధారపడి నడుస్తున్న కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఉపసంహరణ ప్రకటన చేయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవనకల్యాణ్‌ను డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కుకు గనులు కేటాయించి తమ చిత్తశుద్ధి ని నిరూపించుకోవాలన్నారు. విశాఖ ఉక్కును వదులుకోవడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా లేరని, అవసరమైతే మరో అంతిమ పోరాటానికి సిద్ధపడతామని హెచ్చరించారు. దీంతో, ఇప్పుడు సీఎం చంద్రబాబు స్టీల్ ప్లాంట్ అంశంలో ఏం చేయబోతున్నారనేది ఆసక్తి కరంగా మారుతోంది.

# రాష్ట్రానికి వచ్చిన సీట్లను తిప్పిపంపడం దేనికి నిదర్శనం.?

ఎంబీబీఎస్ సీట్ల కోసం ప్రదక్షిణలు చేస్తుంటే మన రాష్ట్రానికి వచ్చిన సీట్లను తిప్పి పంపడం ఏ తరహా పరిపాలనకు నిదర్శనం చంద్రబాబు గారూ? అంటూ సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించారు. నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం వెళితే ఈ సంవత్సరంలోనే పులివెందుల, మదనపల్లె, మార్కాపురం, పాడేరు, ఆదోని మెడికల్ కాలేజీల్లో మరో 750 సీట్లు అందుబాటులోకి వచ్చేవని జగన్ వెల్లడించారు.

కానీ, ఇప్పుడు పాడేరు కాలేజీని 50 సీట్లకే పరిమితం చేయడం ఏంటి? పులివెందుల కాలేజీకి ఎన్ఎంసీ 50 సీట్లు కేటాయిస్తే, వద్దంటూ ప్రభుత్వం లేఖ రాయడం ఏంటి? వైద్య కళాశాలలను ప్రైవేటు పరం చేసే కుంభకోణాలకు ఆలోచన చేయడం ఏంటి? అని నిలదీశారు. అధికారంలోకి వస్తే మొత్తం సీట్లన్నీ ఫ్రీ అన్నారని, సీట్ల సంగతి దేవుడెరుగు ఇప్పుడు ఏకంగా కాలేజీలనే అమ్మేస్తున్నారని జగన్ ఆరోపించారు. పార్లమెంటు నియోజకవర్గానికో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఉంటే, అది ఆ నియోజకవర్గంలో ఉన్న ఏరియా ఆసుపత్రులకు, సీహెచ్‌సీలకు, పీహెచ్‌సీలకు, విలేజ్ క్లినిక్స్‌కు మార్గదర్శిగా ఉంటుందని తెలిపారు.

సూపర్ స్పెషాలిటీ సేవలు కూడా పేదలకు ఉచితంగా ఆ జిల్లాస్థాయిలో, అక్కడే లభిస్తాయని అలాంటి కాలేజీలను ప్రైవేటు పరం చేస్తే ముందుగా నష్టపోయేది పేద విద్యార్థులే కాదు, అక్కడి ప్రజలకు కూడా అని జగన్ స్పష్టం చేశారు. చంద్రబాబు ఇకనైనా కళ్లు తెరవాలని, తక్షణమే ఎన్ఎంసీకి రాసిన లేఖను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ఆలోచనను విరమించుకోవాలని సూచించారు. "మెడికల్ కాలేజీల్లో మిగిలిన పనులను పూర్తి చేసి పేద పిల్లలకు వైద్య విద్యను, పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురండి మీకు చేతనైనంత ఖర్చు చేస్తూ వెళ్లండి మీకు చేతకాకపోతే మేం మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాతైనా పూర్తి చేస్తాం. అంతేకానీ, ఇలా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ మాటున కుంభకోణాలు చేయడం మానుకో చంద్రబాబూ! లేకపోతే ప్రజల ఆగ్రహానికి గురి కావాల్సి ఉంటుంది" అని జగన్ తన ట్వీట్ లో పేర్కొన్నారు.

# రేవంత్ రెడ్డికి ఐదేండ్లే ఎక్కువ

ముఖ్యమంత్రి పదవిలో కూర్చున్న రేవంత్రెడ్డి హుందాగా మాట్లాడాలని హరీశ్రావు హితవు పలికారు. గాంధీ భవన్లో సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై హరీశ్రావు ఘాటుగా స్పందించారు. వానాకాలం రైతుభరోసా ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. అంతే కాకుండా అన్ని పంటలకు బోనస్ అని చెప్పి అంతా బోగస్ చేసిందెవరని నిలదీశారు.

**- లక్ కొద్దీ గెలిచారు**

అదృష్టం కొద్దీ గెలిచిన రేవంత్ రెడ్డి ఐదేళ్లు మాత్రమే పదవిలో ఉంటారని హరీశ్ రావు అన్నారు. ఈ అయిదేళ్ల కాలమే మీకు ఎక్కువ అన్నారు. మీ పరిపాలనలో ఇప్పటికే ప్రజలు బాధపడుతున్నారు. మీ లక్ బాగుండి మీరు గెలిచారు, ఇప్పుడు ఐదేళ్లు మీరు సీఎంగా ఉంటారు. ఈ వ్యవధిలో మంచిగా పనులు చేయాలని సూచించారు. మీకున్న అవకాశాలను జాగ్రత్తగా వినియోగిస్తే కాస్తయినా మంచిపేరు వస్తుంది. రెండోసారి గెలిస్తా అంటే కాంగ్రెస్కు అంత సీనులేదు. దేశంలో ఎక్కడైనా మీ పార్టీ ఒక్కసారికే పోతుందని జోస్యం చెప్పారు. ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లో ఐదేళ్లకే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దింపేశారని గుర్తు చేశారు. ఐదు లక్షల రూపాయల విద్యా భరోసా కార్డు ఇస్తామని మోసం చేసింది రేవంత్‌రెడ్డి కాదా? అని ప్రశ్నించారు.

**-రుణమాఫీ పేరిట దగా**

రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి మోసం చేసింది మీరు కాదా? అని ప్రశ్నించారు. రుణమాఫీ విషయంలో సీఎం ఒకరకంగా.. వ్యవసాయశాఖ మంత్రి మరో రకంగా చెబుతున్నారన్నారు. ఫార్మాసిటీ కోసం కేసీఆర్ ప్రభుత్వం 12వేల ఎకరాలు సేకరించింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఫార్మాసిటీ కోసం సేకరించిన భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. ఫోర్త్ సిటీ పేరిట డ్రామాలు ఆడుతున్నారని హరీశ్ రావు విమర్శించారు.

**- సీఎం కుర్చీ గౌరవం కాపాడండి**

నీ దిగజారుడు మాటలతో నీ గౌరవం పోతే బాధలేదు కానీ సీఎం కుర్చీ గౌరవం కాపాడు అని సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు చురకలంటించారు. నీకు ఐదేండ్లే ఎక్కువ రెండోసారి అధికారంలోకి వచ్చే సీన్ లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఉచిత కరెంట్ ఇచ్చిండంట. ఈ రాష్ట్ర ప్రజలకు, రైతులకు తెలియదా ఉచిత కరెంట్ కాస్త ఉత్త కరెంట్ అయింది. అది దొంగ రాత్రి 7 గంటలని చెప్పి నాలుగైదు గంటలు కూడా కరెంట్ ఇవ్వలేదు నాడు కాలిపోయే మోటార్లు, పేలిపోయే ట్రాన్స్‌పార్మర్లు నిజమైన ఉచిత కరెంట్ ఇచ్చింది కేసీఆర్ నాణ్యమైన కరెంట్ ఇచ్చిండు. నాడు వైఎస్ ఇచ్చింది ఉత్త కరెంట్ అని ఏ రైతును అడిగానా చెబుతారు. అన్ని పగటి కలలే ఈయనవి. పదేండ్లు మాది గవర్నమెంట్ అని రేవంత్ రెడ్డి పదేపదే చెబుతుండు. కాంగ్రెస్‌కు అంత సీన్ లేదు రాజస్థాన్‌లో, ఛత్తీస్‌గఢ్‌లో ఐదేండ్ల కంటే ఎక్కువ లేదు కాంగ్రెస్ ప్రభుత్వం. నీవు ఐదేండ్లు ఉంటేనే ఎక్కువ. ప్రజలు బాధపడుతున్నారు. కాకపోతే అదృష్టం బాగుడి గెలిచావు. తిట్ల దండకాలు బంద్ చేసి ప్రజల కోసం పని చేయ్ ఐదేండ్లు మంచిగా పని చేయ్.. నీకు ఉన్న అవకాశాలను వినియోగించు మంచి పేరు వస్తది. రెండోసారికి సీన్ లేదు. కాంగ్రెస్ పార్టీ ఒక్కసారికే పోతది అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

**- ఉచిత కరెంట్ కాస్త ఉత్త కరెంట్ అయింది**

ఇంకా హరీశ్ రావు మాట్లాడుతూ "నీ దిగజారుడు మాటలతో నీ గౌరవం పోతే బాధ లేదు.. కానీ సీఎం కుర్చీ గౌరవం కాపాడు. నీకు ఐదేళ్లే ఎక్కువ.. రెండో సారి అధికారంలోకి వచ్చే సీన్ లేదు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఉచిత కరెంట్ ఇచ్చిండంట. ఈ రాష్ట్ర ప్రజలకు తెలియదా ఉచిత కరెంట్ కాస్త ఉత్త కరెంట్ అయింది. అది దొంగ రాత్రి 7 గంటలని చెప్పి నాలుగైదు గంటలు కూడా కరెంట్ ఇవ్వలేదు నాడు కాలిపోయే మోటార్లు, పేలిపోయే ట్రాన్స్‌పార్మర్లు నిజమైన ఉచిత కరెంట్ ఇచ్చింది కేసీఆర్ నాణ్యమైన కరెంట్ ఇచ్చిండు. నాడు వైఎస్ ఇచ్చింది ఉత్త కరెంట్ అని ఏ రైతును అడిగానా చెబుతారు. అన్ని పగటి కలలే ఈయనవి." అని అన్నారు.

# రెండ్రోజుల్లో సీఎం పదవికి రాజీనామా చేస్తా

ఎదురుచూస్తున్నాను ప్రజల ఆమోదంతోనే నేను సీఎం పదవిని చేపడతాను' అని కేజ్రీవాల్ ప్రకటించారు. తన స్థానంలో వేరొకరు సీఎంగా బాధ్యతలు చేపడతారని తెలిపారు. ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరిలో ఎన్నికలు జరగనున్నాయని, నవంబరులోనే పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేసిన సర్వోన్నత న్యాయస్థానం సీఎం క్యాంప్ ఆఫీసుకు వెళ్లరాదని, ఫైల్స్‌పై సంతకాలు చేయరాదని షరతు విధించింది. ఈడీ కేసులో వేరే ధర్మాసనం ఈ కండిషన్ పెట్టడంతో సీబీఐ కేసులో బెయిలిచ్చిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం ఆ నిబంధనలు తాము ఎత్తివేయలేమని పేర్కొంది. కానీ, ఆ ధర్మాసనం ఆదేశాలను తప్పుబట్టింది.

ఇక, జైలు నుంచి విడుదలైన తర్వాత కేజ్రీవాల్ మాట్లాడుతూ కుట్రపై సత్యమే గెలిచిందని అన్నారు. దేశాన్ని బలహీన పరుస్తున్న, విభజిస్తున్న శక్తులపై తన పోరాటం ఆగదని ఆయన ప్రకటించారు. ఇక, తీర్పు సమయంలో సీబీఐ తీరుపై సర్వోన్నత న్యాయస్థానం సైతం కీలక వ్యాఖ్యలు చేసింది. పంజరంలో చిలుకలా ప్రవర్తించడం మానుకోవాలని హితవు పలికింది. సుదీర్ఘంగా జైలులో ఉంచడమంటే రాజ్యాంగం కల్పించిన వ్యక్తిగత స్వేచ్ఛను హరించడమేనని వ్యాఖ్యానించింది. ఇది రాజ్యాంగంలోని అధికరణం 21 కల్పించే వ్యక్తిగత స్వేచ్ఛకు విరుద్ధమని ధర్మాసనం స్పష్టంచేసింది. ఢిల్లీ మద్యం పాలసీ వ్యవహారంలో కేసు నమోదు చేసిన తర్వాత 22 నెలలు మౌనంగా ఉన్న సీబీఐ ఈడీ కేసులో ఆయనకు బెయిలొస్తున్న తరుణంలో క్రియాశీలకంగా మారడాన్ని తప్పుబట్టింది.

# కొమురవెల్లి మల్లన్న క్షేత్రంలో భక్తుల రద్దీ

**చేర్యాల, :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి క్షేత్రం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. మల్లన్న స్వామి మమ్మేలు స్వామి అంటూ భక్తులు చేసిన నామస్మరణలతో శైవక్షేత్రం పులకరించింది.

స్వామి వారి ఉత్సవాలు ముగిసినప్పటికి పలు ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో మల్లన్న క్షేత్రానికి తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. కొమురవెల్లి క్షేత్రానికి 12వేల మంది భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకున్నట్లు ఆలయ ఈవో అలూరి బాలాజీశర్మ తెలిపారు. శనివారం సాయంత్రం నుంచే కొమురవెల్లికి చేరుకున్న భక్తులు ఆదివారం స్వామి వారిని దర్శించుకోవడంతో పాటు అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడి బియ్యం, కేశఖండన, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. కొండపైన ఉన్న ఎల్లమ్మను దర్శించుకోవడంతో పాటు మట్టి పాత్రలతో అత్యంత భక్తిశ్రద్ధలతో బోనం తయారు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

# ప్రజాపాలన దినోత్సవం కాదు, ప్రజావంచన దినోత్సవం జరుపుకోండి

ఆ పార్టీ తెలంగాణ ప్రజలను వంచిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 50 ఏళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస పార్టీ ప్రజలను వంచించినందున "తెలంగాణ ప్రజా వంచన దినోత్సవాన్ని" నిర్వహించుకోవాలని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలను రాచిరంపాన పెట్టిన రజకార్ల పార్టీ వారసులకు కాంగ్రెస్ వత్తాసు పలకడం సిగ్గు చేటన్నారు. అంతకుముందు మాట్లాడిన రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ తెలంగాణ విమోచన పోరాటాలను పాఠ్యంశంగా పొందుపర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ విమోచనం కోసం జరిగిన పోరాటాలను, త్యాగాలను గుర్తు చేసేందుకే కేంద్ర ప్రభుత్వం అధికారికంగా "తెలంగాణ విమోచన దినోత్సవం" నిర్వహిస్తోందని తెలిపారు. తెలంగాణ విమోచన దినోత్సవాల నేపథ్యంలో సికింద్రాబాద్‌లోని పరేడ్ మైదానంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రాజ్యసభ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్‌తో పాటు పలువురు నేతలతో కలిసి ఫోటో ఎగ్జిబిషన్‌ను బండి సంజయ్ తిలకించారు. "తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కేంద్రం అధికారికంగా నిర్వహించాలని మాట ఇచ్చిన తరువాత వరుసగా ఉత్సవాలు నిర్వహిస్తున్నాం. గత ఏడాది మాదిరిగానే ఈసారి కూడా మోదీ ఆదేశాలు, అమిత్ షా సూచనల మేరకు కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కేంద్ర హోంశాఖ భాగమై ఈ ఉత్సవాలు నిర్వహిస్తోంది. అందులో భాగంగా సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను ప్రారంభించడం ఆనందంగా ఉంది. ఫోటో ఎగ్జిబిషన్ ను చూడగటానే నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణకు విముక్తి కోసం చేసిన పోరాటాలు.. సమర యోధుల త్యాగాలను కళ్లకు కట్టినట్లుగా చూపారు." అని బండి సంజయ్ చెప్పుకొచ్చారు.

"తెలంగాణ విమోచన కోసం జరిగిన పోరాటాల చరిత్రను 75 ఏళ్లపాటు తొక్కిపెట్టేందుకు ప్రయత్నించారు. ఎన్నో ఏళ్లపాటు తెలంగాణ విమోచన దినోత్సవం జరపాలని యువకులు జాతీయ జెండాలు పట్టుకుని ఉద్యమించారు. లాఠీదెబ్బలు తిన్నారు. ఎందుకంటే నాడు తెలంగాణ విమోచనం కోసం జరిగిన పోరాటాలు మామూలు విషయం కాదు. రజాకార్ల పాలనలో దారుణాలు అన్నీ ఇన్నీ కావు. బైరాన్ పల్లి, గుండ్రాంపల్లి, పరకాల, వెయ్యి ఊడల మర్రి సంఘటనలు ఇంకా కళ్ల ముందు మెదులుతున్నాయి. నగ్నంగా మహిళలను బతుకమ్మ ఆడించిన దురాగతాలు మరవలేం." అని సంజయ్ వివరించారు. "నిజాం నిరంకుశ పాలనపై కొమరం భీం, చాకలి ఐలమ్మ, స్వామి రామానంద తీర్థ, బూర్గుల రామక్రిష్ణారావు, కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాటాలను, హిందూ మహాసభ, ఆర్య సమాజ్ పోరాటాలను గుర్తుచేసేందుకు, రాబోయే తరాలకు ఈ చరిత్రను అందించాలనే ఉద్దేశంతో తెలంగాణ విమోచన దినోత్సవాలను నిర్వహిస్తున్నాం." అని బండి సంజయ్ పేర్కొన్నారు. "తెలంగాణ విమోచన దినోత్సవానికి ప్రధాన కారకులు సర్దార్ వల్లభాయి పటేల్. దేశంలోని 562 సంస్థానాలు విలీనం చేసే క్రమంలో హైదరాబాద్ సంస్థానాన్ని విలీనం చేసేందుకు నిజాం అంగీకరించలేదు. దేశమంతా స్వాతంత్ర్యం వచ్చినా తెలంగాణకు స్వాతంత్ర్యం రాకపోతే భారతమాత కడుపులో క్యాన్సర్ గడ్డ అట్లాగే ఉండిపోతుందనే ఉద్దేశంతో ఆపరేషన్ పోలోతో శస్త్ర చికిత్స చేసి తెలంగాణకు విముక్తి కల్పించిన మహనీయుడు సర్దార్ వల్లభాయి పటేల్." అని కేంద్ర మంత్రి కొనియాడారు.

# రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మా ఫైనల్స్

మహేశ్ కుమార్ గౌడ్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. పార్టీ అధిష్ఠానం ఎంతో నమ్మకంతో మహేశ్ కుమార్‌కు కీలక బాధ్యతలు ఇచ్చిందని తెలిపారు.

**- ఇది సెమీ ఫైనల్స్ మాత్రమే**

గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి పని చేశారని సీఎం రేవంత్ అన్నారు. ఇప్పటి వరకు మనం సెమీ ఫైనల్స్ వరకే వచ్చామని 2029లో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయడమే మన ఫైనల్స్ అని రేవంత్ రెడ్డి కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. పార్టీ కార్యకర్తలు పని చేసి మమ్మల్ని ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలుగా గెలిపించారు. ఇప్పుడు టీపీసీసీ మహేశ్ కుమార్ గౌడ్ నేతృత్వంలో కార్యకర్తలను జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులుగా గెలిపించాల్సిన బాధ్యత మా పై ఉందని తెలిపారు. ఇక నుంచి మహేశ్ కుమార్ కార్యకర్తలను సమన్వయం చేసి పార్టీని ముందంజలో నడిపిస్తారని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా పార్టీ క్యాడర్ ఇదే ఉత్సాహంతో పని చేయాలని సూచించారు.

**- టీపీసీసీ అప్పగింత**

టీపీసీసీ పదవిని మహేశ్ కుమార్ గౌడ్ కు అప్పగించారు రేవంత్ రెడ్డి. ఆయన మాట్లాడుతూ "పీసీసీ చీఫ్ గా హైకమాండ్ ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నెరవేర్చాను. ఇంద్రవల్లి దళిత గిరిజన దండోరాతో సమరశంఖం పూరించాము. అధికారంలోకి రాగానే రాజీవ్ ఆరోగ్య శ్రీని రూ.10లక్షలకు పెంచాము. వరంగల్ రైతు సంఘర్షణ సభలో రైతాంగానికి భరోసా ఇచ్చాం. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని వరంగల్ డిక్లరేషన్‌లో రాహుల్ గాంధీ ప్రకటించారు. కాంగ్రెస్ మాట ఇస్తే తప్పక జరిగితీరుతుందని నిరూపించాం. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో రూ.రెండు లక్షల రుణమాఫీ చేసి చూపించాం. ఆర్టీసీలో ఇప్పటివరకు 85 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణాలు చేశారు. మోదీ ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధర పెంచి మహిళలకు భారంగా మార్చింది. మేం రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. వ్యవసాయ రుణం రూ.2 లక్షలకు పైగా ఉన్న రైతులు భయపడొద్దు. రూ.2 లక్షలకుపైగా ఉన్న మొత్తాన్ని రైతులు బ్యాంకుల్లో చెల్లిస్తే రూ.2లక్షల రుణమాఫీ పూర్తవుతుంది. 200 యూనిట్ల విద్యుత్ ఫ్రీగా ఇస్తున్నాం. ఎన్నో పోరాటాల తర్వాత స్వరాష్ట్రం సాధించాం. పార్టీ పగ్గాలు చేపట్టిన దగ్గరి నుంచి పాదయాత్రలతో ప్రజల్లోకి వెళ్లాం. తుక్కుగూడ సభ వేదికగా ఆరు గ్యారెంటీలు హామీ ఇచ్చాము. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వాటి అమలు కోసమే పని చేస్తున్నామని' సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

**-రుణమాఫీ చేసి చూపించాం**

ఆగస్ట్ 15లోగా రూ. రెండు లక్షల రుణమాఫీ చేస్తే తన పదవికి రాజీనామా చేస్తా అన్న సన్నాసి ఎక్కడని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. సోనియా గాంధీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు చేస్తున్నామని రేవంత్ రెడ్డి అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసి, వ్యవసాయం అంటే దండగ కాదు పండగ అని నిరూపించామన్నారు.

కేసీఆర్ కుటుంబంలో ఉద్యోగాలు పోతేనే యువతకు ఉద్యోగాలు వస్తాయని చెప్పామన్నారు. ఇప్పటికే 30వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చాం. ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ ఇచ్చి విద్యార్థులకు ఎంతో మేలు చేశామన్నారు. ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మాణంతో హైదరాబాద్ గమనమే మారిపోయింది. కొత్తగా నిర్మించే రీజినల్ రింగ్‌రోడ్డుతో తెలంగాణ స్వరూపమే మారుతుందన్నారు. ఇప్పటి వరకు జరిగిన ఎన్నికలు, విజయాలు సెమీఫైనల్స్ మాత్రమే రాహుల్ గాంధీని ప్రధానిని చేసినప్పుడే మనం ఫైనల్స్‌లో గెలిచినట్లు. 2029 ఫైనల్స్‌లో మనం ఘన విజయం సాధించాలన్నారు. 1994 నుంచి రాష్ట్రంలో ప్రతిపార్టీ రెండు సార్లు గెలిచింది. కాంగ్రెస్ కూడా కచ్చితంగా వరుసగా రెండు సార్లు అధికారంలోకి వస్తుందన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల జోలికి ఎవరైనా వస్తే ఉపేక్షించేది లేదని రేవంత్ హెచ్చరించారు.

# ఘనంగా శ్రీ కీర్తి టవర్స్ గణనాథుని శోభాయాత్ర






లాలాపేట (ప్రశ్న న్యూస్) లాలాపేట లోని శ్రీ కీర్తి టవర్స్ నందు 9వ రోజు నాడు ఆ అపార్ట్మెంట్లో యువత అంత కలిసి పూజను ఘనంగా నిర్వహించారు, అనంతరం కమిటి సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం నిర్వహించబడినది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం కమిటీ సభ్యులను యువత సత్కరించింది. తదనంతరం మేళా తాళాలతో జరిగిన శోభాయాత్రలో పాల్గొన్నారు.

కమిటీ సభ్యులు మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో ఈ ఉత్సవాలు ఇక ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని, అందులోని భాగంగానే అన్నదాన కార్యక్రమం నిర్వహించి గణేష్ నిమజ్జనానికి బయలుదేరాం అని అన్నారు. ఈ శోభా యాత్రలో కమిటీ పిల్లలు, యువకుల ఆట పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గోపాల్, వెంకట్, అపార్ట్మెంట్ వాసులు పాల్గొన్నారు.

# హైడ్రాకు ఫుల్ పవర్స్

## - కేబినెట్ భేటీలో ఆమోదించే ఛాన్స్ - చట్టబద్ధతకు రేవంత్ సర్కార్ రెడీ




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్‌లో హైడ్రా దూకుడుతో ఆక్రమణదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయి. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలోని కట్టడాలను హైడ్రా నేలమట్టం చేస్తుంది. ఇప్పటికే 200 ఎకరాలకుపైగా కబ్జా అయిన చెరువులు, కుంటల భూమికి విముక్తి కల్పించింది. బాధితులు కోర్టును ఆశ్రయిస్తున్నా కోర్టు తీర్పు వచ్చేలోగా కట్టడాలు నేలమట్టం అవుతున్నాయి. అయితే తాజాగా హైడ్రా చట్టబద్ధతనే ప్రశ్నిస్తూ కొంతమంది హైకోర్టును ఆశ్రయించారు. దీంతో హైకోర్టు ప్రభుత్వానికి, హైడ్రాకు నోటీసులు జారీచేసింది. హైడ్రా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఆక్రమణలు కూల్చడాన్నీ కోర్టు తప్పు పట్టింది. దీనిపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కూడా స్పందించారు. హైడ్రాకు త్వరలో చట్ట బద్ధత వస్తుందని తెలిపారు. క్యాబినెట్ ఆమోదిస్తుందని, వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు ప్రవేశపెదడతారని వెల్లడించారు. రంగనాథ్ చెప్పింది నిజం కాబోతోంది.

### - 20న కేబినెట్ భేటీ

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈనెల 20న జరుగనుంది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సాయంత్రం 4 గంటలకు సచివాలయంలో కేబినెట్ భేటీ జరుగుతుంది. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించనున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా జరిగగిన నష్టంపై ప్రధానంగా చర్చిస్తారు. అలాగే కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన పరిహారంపైనా చర్చించే అవకాశం ఉంది. నిధుల కేటాయింపు పరిహారం ఏ జిల్లాకు ఎంత ఇవ్వాలని ఈ సమావేశంలో నిర్ణయిస్తారు. ధరణి స్థానంలో కొత్తగా తెచ్చే భూమాత పోర్టల్‌పై కేబినెట్ నిర్ణయం తీసుకుంటుందని తెలుస్తోంది. మూసీ ప్రక్షాళనపైనా చర్చిస్తారని సమాచారం. బీసీ కులగణనపైనా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

### - హైడ్రాకు చట్టబద్ధత

ఇక కీలకమైన హైడ్రాకు చట్టబద్ధత, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలో బిల్డింగ్ అనుమతులు, ఎన్‌వోసీ జారీలో హైడ్రాను భాగస్వాములను చేయడం వంటి విషయాలపైనా కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. హైడ్రాకు ఇప్పుడు ఉన్న అధికారాలతో పాటు కొత్తగా మరిన్ని అధికారాలు కల్పిస్తారని తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా వంద పంచాయతీల ఏర్పాటుకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపే అవకాశం ఉంది.

# బాబు ఓ..బాబు ఏందీ చిల్లర చేష్టలు

## - పొంగులేటి మనిషినంటూ ఇసుక దందా - అన్నీ తెలిసిన మౌనం వహిస్తున్న రెవిన్యూ, పోలీస్ యంత్రాంగం
## - ఆ ప్రజాప్రతినిధి వల్ల పొంగులేటికి పేరు ఖరాబు





**భద్రాద్రి బ్యూరో (ప్రశ్న న్యూస్)** అక్రమ ఇసుక దందా కొత్తగూడెం పట్టణంలో లీగల్ గా మారిందా! లేక రెవిన్యూ మంత్రి మనిషిని అంటున్నాడు కాబట్టి అధికారులు మాకెందుకు అని అనుకుంటున్నారో అర్థం కావడం లేదు కానీ విశ్వనాథ కాలనీ ముర్రేడు వాగు ప్రాంతం నుండి జరుగుతున్న అక్రమ ఇసుక వ్యాపారాన్ని అడ్డుకోకుండా రెవిన్యూ, పోలీస్ యంత్రాంగం ఎందుకు ప్రేక్షక పాత్ర వహిస్తుందో తెలియడం లేదు. కొత్తగూడెం ముర్రెడు వాగు నుండి గ్యాస్ గోదాం పక్కన విశ్వనాథ కాలనీ ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న అపార్ట్మెంట్ పక్కనుంచి అక్రమ ఇసుక దందా జోరుగా సాగుతున్న అధికారులు మాత్రం అటువైపు రావడం లేదు. ప్రతి రాత్రి పది ట్రాక్టర్ లలో అక్రమ ఇసుక దందా బహిరంగ సాగుతుంది. ఇది ఎక్కడో అటవీ ప్రాంతంలో సాగితే అధికారులకు తెలియదని భావించవచ్చు. కొత్తగూడెం పట్టణ శివారులో అక్రమ ఇసుక ట్రాక్టర్ లలో తరలిస్తున్నారు.

ఈ ప్రాంతంలో ఉన్న వాళ్లు ట్రాక్టర్ ల గోల భరించలేక పోతున్నామని సోషల్ మీడియా వేదికగా గగ్గోలు పెడుతున్న అధికారులు పట్టించుకోవడం లేదన్నది ప్రధాన ఆరోపణ. ఇంత బహిరంగంగా అక్రమ ఇసుక దందా జరుగుతున్న అధికారుల దృష్టికి వరకు వెళ్లలేదంటే అనుమానాలకు తావిస్తుంది. అధికారులకు సమాచారం ఇచ్చి మరీ ఇసుక తరలిస్తున్నామంటూ దర్జాగా చెబుతున్న ట్రాక్టర్ డ్రైవర్ల మాటలు వింటే అసలు మండలంలో ఎం జరుగుతుందో అర్థం కానీ పరిస్థితి. మంత్రి పేరు చెప్పి అడ్డగోలుగా అక్రమ ఇసుక రవాణా చేస్తుంటే రెవిన్యూ, పోలీస్ అధికారులు ఎందుకు స్పందించడం లేదో అర్థం కావడం లేదు.

### అక్రమ రవాణా చేస్తున్న "బాబు" కి అండగ ఉన్నదెవరు?

గతంలో టీడీపీ పార్టీలో క్రీయాశిలలంగా ఉన్న ఈ ప్రజాప్రతినిధి మొన్నటి వరకు బిఆర్ఎస్ పార్టీలో ఉన్నాడు. ప్రస్తుతం తన రాజకీయ గురువు వెంట అధికార కాంగ్రెస్ పార్టీలో తిరుగుతూ మంత్రి పొంగులేటి పేరు చెప్పి ఈ అక్రమ ఇసుక రవాణా డాన్ అవతారం ఎత్తడం చూసి ఇన్నాళ్లు ఆయన పక్కన తిరుగుతున్న వాళ్లే ఆశ్చర్యానికి గురవుతున్నారు.

# ఒవైసీలంటే భయం లేదా..

## తెలంగాణ విమోచనా దినోత్సవం నిర్వహించండి

### - ఏలేటి మహేశ్వర్ రెడ్డి బహిరంగ లేఖ

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనప్పటి నుంచి కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల మధ్య ఓ విషయంపై ఎప్పుడూ వివాదం నెలకొంటుంది. సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచనా దినోత్సవంగా నిర్వహించాలని బీజేపీ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినా ప్రయోజనం లేకపోయింది. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉండటంతో బీజేపీ నేతలు సీఎం రేవంత్ రెడ్డిని తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. ఒవైసీ బ్రదర్స్, ముస్లింలతో అవసరాలు, ఓటు బ్యాంకు కోసమే తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించలేదని గతంలో బీఆర్ఎస్ పై, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ నేతలు విమర్శలు చేస్తున్నారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచనా దినోత్సవంగా నిర్వహించాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కి బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. అసదుద్దీన్ ఒవైసీ, అక్బరుద్దీన్ ఒవైసీలకు భయపడే విమోచనా దినోత్సవం నిర్వహించడం లేదా అని తన లేఖ ద్వారా ప్రశ్నించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఒవైసీ బ్రదర్స్‌కు భయపడే నిర్వహించలేదు అని, అందుకే బీఆర్ఎస్ హయాంలో సమైక్యత దినోత్సవంగా నిర్వహించారని మహేశ్వర్ రెడ్డి గుర్తుచేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉన్నా విమోచనా దినోత్సవానికి బదులుగా ప్రజాపాలన దినోత్సవం అంటోందన్నారు. ఏ విధంగా చూసినా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒక్కో పేరుతో తెలంగాణ సాయుధ పోరాట యోధుల త్యాగాలను విస్మరిస్తున్నాయని విమర్శించారు. మరో రెండు రోజులు ఉందని, ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం దీనిపై నిర్ణయం తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిని బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి కోరారు. గతంలో హైదరాబాద్ రాజ్యంలో రాజకార్ల అరాచక పాలనను వ్యతిరేకిస్తూ ఉద్యమం చేసిన అమరుల త్యాగాలను గుర్తించాలన్నారు. అందుకు సెప్టెంబర్ 17వ తేదీన ప్రజా పాలన దినోత్సవం అని కాకుండా, తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించాలని సూచించారు. ఇలా చేయకపోతే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హితవు పలికారు. ఓవైపు కేంద్ర ప్రభుత్వమే అధికారికంగా నిర్వహిస్తుంటే తెలంగాణ ప్రభుత్వం విమోచనా దినోత్సవం ఎందుకు నిర్వహించడం లేదో అర్థం కావడం లేదన్నారు. బీజేపీ మాత్రం ఈసారి కూడా తెలంగాణ విమోచనా దినోత్సవ వేడుకల్ని రాష్ట్రంలో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. హైదరాబాద్ స్టేట్ నుంచి నుంచి విడిపోయి మహారాష్ట్ర, కర్ణాటకలో కలిసిన జిల్లాలోనూ సెప్టెంబర్ 17న విమోచనా దినోత్సవ వేడుకలు అధికారికంగా



నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. కానీ ఎంఐఎం, ఒవైసీ బ్రదర్స్ కు భయపడి తెలంగాణలో ప్రభుత్వాలు విమోచనా దినోత్సవంగా జరపడం లేదు అని ఆరోపించారు.

## ఇడ్లీ గొంతులో ఇరుక్కుని వ్యక్తి మృతి





**పాలక్యాడ్(ప్రశ్న న్యూస్)** కేరళలోని పాలక్కాడ్ జిల్లాలో ఓ వ్యక్తి ఇడ్లీ తినడం వల్ల చనిపోయారు. ఓనం పండుగ సందర్భంగా అక్కడ పలు రకాల పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సురేశ్ (49) అనే వ్యక్తి ఇడ్లీలు తినే పోటీలో పాల్గొన్నారు. ఒకేసారి మూడు ఇడ్లీలు తినగా అవి గొంతులో ఇరుక్కున్నాయి. ఊపిరాడక కుప్పకూలిన అతన్ని నిర్వాహకులు ఆస్పత్రికి తరలించేలోపే కన్నుమూశారు. స్థానికంగా ఈ ఘటన విషాదాన్ని నింపింది.

## హీమోఫిలీయా బాధితులు
## సాధారణ జీవిత గడుపవచ్చును - వైద్య నిపుణులు




**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** హీమోఫిలీయా బాధితులు అందరి మాదిరిగానే సాధారణ జీవితం గడుపవచ్చునని ప్రముఖ హీమటాలజీ వైద్యనిపుణులు వెల్లడించారు. గతంలో కంటే ఇప్పుడు హీమోఫిలీయా బాధితుల జీవిత కాలం సగటు మానవ జీవిత కాలానికి చేరిందని వైద్యులు వివరించారు. రాయల్ డీసిజ్‌గా పేర్కొనే హీమోఫిలీయా రక్త సంబంధిత వ్యాధుల్లో ఒకటని నిమ్స్ హీమటాలజీ వైద్య విభాగాధిపతి డాక్టర్ రాధిక అన్నారు. హైదరాబాద్ హీమోఫిలీయా



సోసైటీ అధ్వర్యంలో గత రెండేళ్లుగా రిజిస్టరైన వ్యాధిగ్రస్తులకు లక్డికాపూల్‌లోని అడోబ్ హొటల్‌లో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ రాధికతోపాటు లిటిల్ స్టార్ చిల్డ్రన్ హాస్పిటల్ హీమటాలజీ వైద్యురాలు డాక్టర్ శ్రావ్య, ప్రముఖ ఫిజియోథెరిపి వైద్య నిపుణురాలు డాక్టర్ పమేలా నారాయణ్ పాల్గొన్నారు. వైద్య రంగంలో శాస్త్ర సాంకేతికపరంగా వస్తున్న చికిత్సలో భాగంగా హీమోఫిలీయా కు అత్యంత మెరుగైన ఫ్యాక్టర్ ఇంజక్షన్ మందులు అందుబాటులోకి వచ్చాయని డాక్టర్ రాధిక వివరించారు. హీమోఫిలియా బాధిత కుటుంబ సభ్యులు అవగాహన పెంచుకుని తర్వాతి తరానికి వ్యాధి సంక్రమించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ శ్రావ్య సూచించారు. వ్యాధిగ్రస్తుల తల్లులు ముందు జాగ్రత్తలు పాటించినట్లయితే హీమోఫిలియా సమాజంలో లేకుండా చేయవచ్చునని వివరించారు. హీమోఫిలియా బాధితులకు అంతర్గతంగా రక్తస్రావం జరిగినప్పుడు ఫ్యాక్టర్ ఇంజిక్షన్‌తోపాటుగా ఫిజియోథెరిపి వైద్యులను సంప్రదించి ఉపశమనం పొందాలని డాక్టర్ పమేలా నారాయణ్ తెలిపారు. కీళ్లు, కండరాల్లో రక్తస్రావం జరిపినప్పుడు ఫిజియోథెరిపి చాలా ఉపయుక్తంగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ హీమోఫిలియా సోసైటీ అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్ రావు,సుభాష్ చంద్ర, ఉపాధ్యక్షులు అబ్దుల్ రజాక్, జాయింట్ సెక్రటరీ వంశీకృష్ణ, మహిళా ప్రతినిధులు దీపికా, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో
## చర్మ వ్యాధి కలకలం..



**కరీంనగర్ (ప్రశ్న న్యూస్):** కరీంనగర్ జిల్లాలో మరో వ్యాధి కలకలం రేపుతోంది. ఇప్పటికే మంకీపాక్స్ భయం కొనసాగుతుండగా.. ఇప్పుడు కొత్తగా ఓ చర్మ వ్యాధి భయపెడుతోంది. ప్రస్తుతం మంకీపాక్స్ అనే వైరస్ ప్రపంచవ్యాప్తంగా విజృంభిస్తోంది. దీని కారణంగా మరణాలు కూడా భారీగానే సంభవిస్తున్నాయి. దాంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ అన్ని దేశాలను అప్రమత్తం చేసింది.ఇటీవల ఇండియాలోనూ ఒక మంకీ పాక్స్ కేసు నమోదు కావడంతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. అన్ని రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. అయితే ఇప్పుడు కరీంనగర్ జిల్లాలో ఓ కొత్త వ్యాధి ప్రజలను భయపెడుతోంది. ఈ వ్యాధి మొదట దురదతో మొదలై క్రమంగా గాయంగా మారుతున్నది. ఇప్పటికే అక్కడ వందల కేసులు నమోదయ్యాయి. ఈ సెల్యూలైటిస్ వ్యాధి సాధారణ బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షనే. కానీ వ్యాధి తీవ్రతతో ప్రమాదకరంగా మారుతున్నది. ఈ చర్మ వ్యాధి ఎక్కువగా కాళ్లపై ప్రభావం చూపుతుంది. నిర్లక్ష్యం వహిస్తే శరీర భాగాలకు సోకే ప్రమాదం ఉంది. సెల్యూలైటిస్ వ్యాధి ఎక్కువగా వర్షాకాలంలో వస్తుంది. ఏటా పదుల సంఖ్యలో ఉండే ఈ వ్యాధి బాధితులు ఈసారి వందల్లో ఉన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588